PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu


సంపుటి : 43 సంచిక : 317 | విజయవాడ, శనివారం 22 జూన్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 22 June 2024 | Rs

క్రిమినల్ చట్టాలపై స్టే విధించేలా తక్షణ జోక్యం

- వివిధ రంగాలకు చెందిన 3600 మంది ప్రముఖుల వినతి
- ఇండియా ఫోరం, ఎన్‌డిఎ మిత్రపక్షాలకు లేఖ

• లోపలి పేజీలో •



కమిన్స్ హ్యాట్రిక్

- బంగ్లాదేశ్‌పై 28పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

6

కొలువుదీరిన కొత్త సభ

ఉత్సాహంగా సభ్యుల ప్రమాణ స్వీకారం • అసెంబ్లీ మెట్లకు చంద్రబాబు ప్రణామం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర నూతన శాసనసభ కొలువుతీరింది. సమావేశాల తొలిరోజైన శుక్రవారం ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సభకు ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. తొలిరోజు సభాసమయం ముగిసే సమయానికి 172 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మిగిలిన ముగ్గురు శనివారం ఉదయం ప్రమాణం చేయనున్నారు. సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ కోలాహలం నెలకొంది. పెద్ద సంఖ్యలో శాసనసభ్యుల అనుచరులు అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. మీడియా గ్యాలరీతో సహా ఇతర గ్యాలరీలూ కిక్కిరిసిపోయాయి. ముఖ్యమంత్రి, శాసనసభా పక్షనేత చంద్రబాబునాయుడు తొలుత ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన తరువాత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆ తరువాత రాష్ట్ర మంత్రులు ప్రమాణం చేశారు. ఇంగ్లీషు అక్షర క్రమంలో మంత్రులు ఒకరి తరువాత మరొకరు ప్రమాణం చేశారు. మంత్రులందరి ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అంతకుముందు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. రెండున్నరేళ్ల తరువాత సభలోకి అడుగుపెడుతున్న చంద్రబాబు తొలుత అసెంబ్లీ మెట్లకు ప్రణమిల్లారు. అనంతరం తన కార్యాలయానికి వెళ్లారు. ఆయన కార్యాలయంలో వేదపండితుల ఆశీర్వచనం అనంతరం శాసనసభలోకి ప్రవేశించారు. ఆయన హాల్లోకి రాగానే సభ్యులు 'నిజం గెలిచింది... ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆయనకు స్వాగతం చెబుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో చంద్రబాబు కొంత ఉద్విగ్నంగా కనిపించారు. నేరుగా పవన్ కల్యాణ్ సీటు వద్దకు వెళ్లి ఆయనను అలింగనం చేసుకున్నారు. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను....' అంటూ ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఆ సమయంలో సభ్యులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు చేశారు. ఆ తరువాత పవన్ కల్యాణ్ ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారానికి పవన్ లేవగానే సభలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి సభ్యులందరూ తమ సీట్ల వద్ద లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. 'కొణిదెల పవన్ కల్యాణ్...' అంటూ ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. పవన్ ప్రమాణ స్వీకారాన్ని ఆయన సోదరుడు నాగబాబు అసెంబ్లీ విజిటర్స్ గ్యాలరీ నుండి వీక్షించారు.

జగన్ ఇలా....

జగన్ ప్రమాణ స్వీకార సమయంలోనూ సభలో కొంత ఉత్కంఠ వాతావరణం నెలకొంది. తన పేరు పిలుస్తున్న సమయంలో సభలోకి వచ్చిన ఆయన నేరుగా ప్రమాణస్వీకారానికి వెళ్లారు. శాసనసభ్యునిగా ప్రమాణం చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఇతర సభ్యులకు నమస్కారం చేస్తూ, పోడియం మీదకు వెళ్లి ప్రొటెం స్పీకర్‌కు ధన్యవాదాలు



ప్రమాణం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రబాబు నాయుడు

తెలిపారు. పోడియం దిగి మిగిలిన సభ్యులకు నమస్కారం చేస్తూ బయటకు వెళ్లి పోయారు. అనంతరం మహిళా సభ్యులు ప్రమాణం చేశారు. అదితి గజపతిరాజు ఇంగ్లీషులో ప్రమాణం చేశారు.

ఎవరెవరు ఎలా...

సభ్యుల్లో శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి కందుల దుర్గేష్ తొట్రుపాటు లేకుండా ప్రమాణపత్రం చదివారు. డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కల్యాణ్ ప్రమాణం అనంతరం ప్రతిజ్ఞ చేయడంలో స్వల్ప గందరగోళానికి గురయ్యారు. లోకేష్ కూడా చదివే సమయంలో తడబడ్డారు. ప్రమాణ వరుస క్రమంలో మూడోవ్యక్తిగా హోమ్‌శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నారు. మంత్రి జనార్ధనరెడ్డి ప్రమాణస్వీకారం చేసే సమయంలో దైవసాక్షిగా, పవిత్ర హృదయంతో ప్రమాణం చేస్తున్నానని చెప్పగా అసెంబ్లీ సిబ్బంది అలా చెప్పకూడదని తెలిపారు. టిడిపి సభ్యుడు జివి ఆంజనేయులు చివర్లో సభకు హాజరయ్యారు. అప్పటికే సమయం మించి పోవడంతో సభను వాయిదా వేశారు. ఆయనతోపాటు, పితాని సత్య నారాయణ, వనమాడి వెంకటేశ్వరరావు శనివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పవన్‌కల్యాణ్ సభలోకి వచ్చే సమయంలోనూ, వెళ్లే సమయంలోనూ ఎమ్మెల్యేలు, వారితో వచ్చిన అనుచరులు ఫోటోల కోసం ఎగబడ్డారు. వారిని మార్షల్స్ కూడా నివారించలేకపోయారు. చివర్లోనూ పవన్ అసెంబ్లీ నుండి బయటకు వచ్చే సమయంలో చీఫ్ మార్షల్ గణేష్ అక్కడకు వచ్చి సర్దాల్సి వచ్చింది. ఐటిశాఖ మంత్రి లోకేష్ బయటకు వెళ్లే సమయంలో ఎక్కువమంది సభ్యులు ఆయనను కలిసేందుకు ఎగబడ్డారు. లాబీలో అందరికీ సర్దిచెప్పుకుంటూ ఆయన ముందుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతమంది మిగతా 5లో



యువతి మృతదేహాన్ని పరిశీలిస్తున్న హోం మంత్రి అనిత

ఈపురుపాలెంలో అమానుషం

- యువతిపై సామూహిక అత్యాచారం?... ఆపై హత్య
- 48 గంటల్లో నిందితులను అరెస్టు చేస్తాం : రాష్ట్ర హోంమంత్రి అనిత

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా, అమరావతి బ్యూరో

బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపూరుపాలెంలో యువతి హత్యకు గురైంది. ఆమె మృతదేహం వివస్త్రగా ఉండడం, ఒంటిపై గాయాలు ఉండడంతో సామూహిక అత్యాచారం జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యువతి మృతదేహాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సందర్శించారు. నిందితులను 48 గంటల్లో అరెస్టు చేస్తామని ఆమె చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం... ఈపురుపాలెం గ్రామంలోని చేనేత కుటుంబమైన సీతారాంపేటకు చెందిన పౌజుల వెంకటేశ్వర్లు, కామాక్షి దంపతుల పెద్ద కుమార్తె సుచరిత (21) ఇంటర్ చదివారు. టైలరింగ్ నేర్చుకొని ఇంటి వద్దే దుస్తులు



సుచరిత (ఫైల్)

కుడుతున్నారు. శుక్రవారం వేకువజామున సుమారు 5.30 గంటల సమయంలో ఎప్పటిలాగే బహిర్భూమికి వెళ్లారు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు గాలించారు. రైలు పట్టాల పక్కన ఈపురుపాలెంలో గర్ల్స్ హైస్కూల్ గోడ పక్కన పొదల్లో సుచరిత మృతదేహం వివస్త్రగా ఉంది. ఆమె ఒంటిపై గాయాలు ఉన్నాయి. ముక్కు నుంచి రక్తం కారుతోంది. దీనిపై యువతి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతిపై గ్యాంగ్ రేప్, హత్య మిగతా 5లో

తెలంగాణలో రైతు రుణమాఫీ

- ఆగస్టు 15లోగా అమలుకు మంత్రి మండలి నిర్ణయం
- 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్యలో తీసుకున్న వ్యవసాయ రుణాలకు వర్తింపు
- 'రైతు భరోసా' విధివిధానాలు ఖరారుకు మంత్రివర్గ ఉపసంఘం నియామకం



మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు 2024 ఆగస్టు 15లోగా ఒకే విడతలో మాఫీ చేయాలని తెలంగాణ మంత్రివర్గం శుక్రవారం నిర్ణయించింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య కాలవ్యవధిలో తీసుకున్న వ్యవసాయ రుణాలకు మాత్రమే రుణమాఫీ వర్తించనుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో ఆర్థిక శాఖ త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. రుణమాఫీ అమలుకు రూ.31 వేల కోట్ల అవసరమవుతాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలుపై ప్రధానంగా చర్చించారు. మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను సిఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను ఆగస్టు 15లోగా మాఫీ చేయాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని తెలిపారు. రుణమాఫీకి అర్హత కలిగిన రైతుల జాబితాలు బ్యాంకుల నుంచి సేకరించాల్సి ఉందన్నారు. మొత్తం రూ.31 వేల కోట్లు అవసరమవుతుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు చెప్పారు. గత పదేళ్లలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం విడతలు విడతలుగా రూ.28 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాత్రమే మాఫీ చేసిందన్నారు. మొదటి సారిగా 2018లో రూ16 వేల కోట్లు, ఆ తర్వాత 2023లో రూ.12 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసిందని వివరించారు. రుణమాఫీ, వ్యవసాయ సాగు విషయాల్లో గత ముఖ్యమంత్రి కెసిఆర్ గందరగోళ ప్రకటన వల్ల అనేకమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. రైతు భరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సభ్యులుగా ఉంటారని చెప్పారు. మంత్రివర్గ సబ్‌కమిటీ జులై 15లోగా ప్రభుత్వానికి నివేదిక అందించనుందని, దీనిపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించి రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.



స్పీకర్ నామినేషన్ పత్రాలు అందిస్తున్న కూటమి నేతలు

స్పీకరుగా అయ్యన్నపాత్రుడు

- ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం శుక్రవారం అయ్యన్నపాత్రుడి నామినేషన్ ఒక్కటే దాఖలైంది. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అసెంబ్లీ అధికారులు శనివారం ఈ ఎన్నికను లాంఛనంగా ప్రకటిస్తారు. అనంతరం స్పీకర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. అంతకుముందు కూటమి నేతలు అసెంబ్లీ కార్యదర్శి రామాచార్యులుకు శుక్రవారం నామినేషన్ పత్రాలను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1983లో ఆయన నర్సీపట్నం నుండి తొలిసారి టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు.



జమ్ము కాశ్మీర్‌లోని ఎస్‌కెఐసిసి వేదిక వద్ద యోగా చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

యోగాను ఆకాశానికెత్తిన మోడీ

- కేంద్ర ప్రభుత్వ, ఆరెస్సెస్ వెంచర్‌గా మారిన వైనం

శ్రీనగర్ : వ్యక్తిగత శారీరక వ్యాయామానికి సంబంధించిన యోగాకు జాతీయ ప్రతిపత్తి కల్పించడమే గాక, ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి తెచ్చి జూన్21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా మార్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ సారి యోగా విన్యాస ప్రదర్శనకు కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ము కాశ్మీర్‌లోని ఎస్‌కెఐసిని వేదికగా ఎంచుకున్నారు. దాల్ సరస్సు ఒడ్డున ఎస్‌కెఐసిసి లాన్స్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తొలుత భావించారు, కానీ కుండపోతగా వర్షం కురుస్తుండడంతో లోపలే నిర్వహించారు. మానవాళికి మంచి చేయడానికి శక్తివంతమైన సాధనం యోగా అని ఆయన అభివర్ణించారు. కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యోగాను కేంద్ర ప్రభుత్వ స్పాన్సర్డు కార్యక్రమంగా మార్చింది. అన్ని యూనివర్సిటీలు, కాలేజీల్లోను, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లోను యోగా డేను పాటించేలా చేస్తోంది. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ గతం తాలూకు భారాన్ని మిగతా 5లో

కేజ్రీవాల్ విడుదలకు

ఇడి అడ్డంకులు

- బెయిల్ ఆర్డర్ రాకముందే హైకోర్టుకు
- ఆగమేఘాల మీద విచారణ, బెయిల్‌పై స్టే
- మంగళవారం తుది నిర్ణయం
- అప్పటి వరకు కేజ్రీవాల్ జైలులోనే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విడుదలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోమారు మోకాలడ్డింది. ఆయనకు బెయిల్ వచ్చినా..విడుదల కాకుండా అడ్డుకుంది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు గురువారం బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ బెయిల్ ఉత్తర్వులు కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలోపే ఇడి అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించి బెయిల్‌పై స్టే విధించాలని కోరారు. ఇడి అభ్యంతరాలతో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు మంజూరు చేసిన బెయిల్‌పై స్టే విధిస్తూ ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నాడు ఉత్తర్వులు వెలువరించింది. తుది నిర్ణయం కోసం తదుపరి విచారణను మంగళవారం నాడు చేపట్టనున్నట్లు తెలిపింది. అయితే బెయిల్ కాపీ ట్రయల్ కోర్టు అప్‌లోడ్ చేయకముందే ఇడి హైకోర్టును ఆశ్రయించడం, ఆ వెనువెంటనే విచారణ చేపట్టడం, బెయిల్‌పై స్టే విధించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆప్ నేతలు కూడా ఇడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ హైకోర్టులో అప్పీల్‌కు వెళ్లేందుకు బెయిల్ ఉత్తర్వులపై 48 గంటల పాటు నిలుపుదల చేయాలన్న ఇడి అభ్యర్థనను ప్రత్యేక జడ్జి నియయ్ బిందు గురువారం తిరస్కరించారు. రూ.లక్ష వ్యక్తిగత బాండ్ పూచీకత్తుపై కేజ్రీవాల్‌ను విడుదల చేయాలని ఆదేశించారు. అయితే, ట్రయల్ కోర్టు మిగతా 7లో

అతిసార విజృంభణ

- ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఒకరు మృతి కాకినాడలో మరొకరు
- కర్నూలులో 20 మందికి అస్వస్థత

ప్రజాశక్తి- జగ్గయ్యపేట, వత్సవాయి (ఎన్‌టిఆర్ జిల్లా), నందికొట్కూరు టౌన్ (కర్నూలు జిల్లా)

రాష్ట్రంలోని ఎన్‌టిఆర్, కర్నూలు, కాకినాడ జిల్లాల్లో అతిసార విజృంభించింది. పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఒక వ్యక్తి మృతి చెందారు. కాకినాడ జిల్లా తొండంగి మండలంలో మరొకరు మరణించారు. స్థానికుల కథనం ప్రకారం... జగ్గయ్యపేటలోని శాంతినగర్‌కు చెందిన సత్తు శివన్నారాయణ (38) వాంతులు, విరోచనాలతో గురువారం మతి చెందారు. మూడు రోజుల క్రితం నుంచి అతిసారతో బాధపడుతున్న ఆయన ఓ ఆర్‌ఎంపి వైద్యుడి వద్ద చికిత్స చేయించుకున్నా తగ్గలేదు. దీంతో, పట్టణంలో ప్రభుత్వాస్పత్రికి బంధువులు తరలిస్తుండగా మార్గమధ్యంలో శివన్నారాయణ మరణించాడు. వాచ్‌మన్‌గా పనిచేస్తున్న ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలంలోనూ అతిసార ప్రబలింది. ఈ రెండు మండలాలకు చెందిన 26 మంది మంది వరకు ఆస్పత్రి పాలయ్యారు. ఇటీవల విజయవాడలో డయేరియా ప్రబలి తొమ్మిది మంది మృతి చెందిన విషయం విదితమే. కాకినాడ జిల్లా తొండంగి మండలం కొమ్మనాపల్లిలో కోన సత్యనారాయణ (70) అనే వ్యక్తికూడా అతిసారతో చికిత్సపొందుతూ మరణించినట్లు తెలిసింది. ఈ గ్రామంలో 80 మంది వరకూ డయారియా భారిన పడినట్లు సమాచారం.



బాధితులను పరామర్శిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య



మృతుడు సత్తు శివన్నారాయణ (ఫైల్)

నీటి కాలుష్యమే కారణం!

పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో అతిసార ప్రబలడానికి నీటి కాలుష్యమే కారణంగా స్థానికులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పట్టణం, గ్రామాల్లోని చెరువుల్లో నీరు చేరింది. జగ్గయ్యపేట పట్టణంలోగల చెరువులోని ఓపెన్ బావి నుంచి కుళాయిలు ద్వారా సరఫరా చేస్తున్న మిగతా 2లో

1 నుంచి ఆగస్టు 31 వరకు డయేరియా నియంత్రణపై ప్రచారం : సిఎస్


3

సముద్రంలో నలుగురు గల్లంతు..

- వారిలో ఇద్దరు మృతి..
- మరో ఇద్దరి కోసం గాలింపు

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

సముద్రతీరంలో సరదాగా గడిపేందుకు వచ్చిన నలుగురు యువకులు గల్లంతైన ఘటన వేటపాలెం మండలం, రామాపురంలో శుక్రవారం చోటుచేసుకుంది. వీరిలో ఇద్దరు మృతదేహాలు ఒడ్డుకు రాగా, మరో ఇద్దరి ఆచూకీ కోసం పోలీసులు, గజ ఈతగాళ్లు గాలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఏలూరు జిల్లా, దుగ్గిరాలకు చెందిన 11 మంది యువకులు సరదాగా గడిపేందుకు రామాపురం సముద్రతీరానికి వచ్చారు. అలల తాకిడికి ఇద్దరు యువకులు కొట్టుకుపోతుండగా వారిని కాపాడేందుకు మరో ఇద్దరు ప్రయత్నం చేశారు. వారు కూడా గల్లంతయ్యారు. కొద్దిసేపటికి తేజ (26), కిషోర్ (25) మృతదేహాలు ఒడ్డుకు రాగా.. మరో ఇద్దరు యువకులు నితిన్, అమలరాజు ఆచూకీ తెలియలేదు. వీరిద్దరి కోసం పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.



అసెంబ్లీ మెట్లకు ప్రణమిల్లుతున్న చంద్రబాబు





అసెంబ్లీలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కరచాలనం, చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని టివిలో తిలకిస్తున్న ఆయన సతీమణి భువనేశ్వరి

శపథం నెగ్గిన చంద్రబాబు

- ముఖ్యమంత్రిగానే శాసనసభలోకి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన శపథం నెగ్గించుకున్నారు. 2021 నవంబరు 19న చివరగా ఆయన అసెంబ్లీకి వచ్చారు. ఆ రోజు తన భార్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వైసిపి సభ్యులు ప్రస్తావన తీసుకొచ్చారని, ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ అని చంద్రబాబు అన్నారు. ఇలాంటి సభలో తాను ఉండనని, మళ్లీ ముఖ్యమంత్రిగానే ఈ సభలోకి అడుగుపెడతానని శపథం చేశారు. లేదంటే తనకు రాజకీయాలే వద్దని, అందరికీ ఓ నమస్కారం అంటూ తీవ్ర అవమాన భారంతో ప్రతిజ్ఞ చేశారు. అప్పటి నుంచి ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. మరలా రెండున్నరేళ్ల తరువాత ముఖ్యమంత్రిగా ఆయన అసెంబ్లీలోకి అడుగుపెట్టారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి

ఉండవల్లిలోని తన నివాసం నుంచి శుక్రవారం బయలుదేరిన చంద్రబాబు వెంకటపాలెంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీకి చేరుకున్న ఆయన ముఖ్యమంత్రి కార్యాలయం ప్రవేశమార్గం వద్ద ప్రణమిల్లారు. తొమ్మిదిసార్లు శాసనసభకు ఎన్నికైన చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా శాసనసభలో అందరికంటే ముందు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.

గౌరవసభలోకి చంద్రబాబు : భువనేశ్వరి

గౌరవసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటూ నారా భువనేశ్వరి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. నిజం గెలిచింది, ప్రజాస్వామ్యం నిలిచిందని, ప్రజలకు ప్రణామం అంటూ వ్యాఖ్యానించారు. శాసనసభలో చంద్రబాబు ప్రమాణం చేస్తున్న కార్యక్రమాన్ని ఆమె తన నివాసంలోని టివి నుంచి వీక్షించారు.

నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదిక

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి పాలనలో కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు వచ్చిన నిధులు మళ్లించడంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఏ ఆర్థిక సంవత్సరంలో ఎంతమేర నిధులు దారిమళ్లించారనే విషయం నివేదికలో స్పష్టంగా పేర్కొనాలన్నారు. శాసనసభ ప్రాంగణంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అత్యవసరంగా పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యుఎస్, పురపాలక, వైద్యారోగ్యశాఖ మంత్రులు పి నారాయణ, సత్యకుమార్ యాదవ్, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థలకు వివిధ పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని గత ప్రభుత్వం సిఎఫ్‌ఎంఎస్ ద్వారా దారిమళ్లించినట్లు గుర్తించామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టడి చేసేందుకు ఓ సమగ్ర ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారు. తాగునీటి కాలుష్యం మూలంగానే డయేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలుతున్నాయని, శుద్ధజలం అందించేలా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల అంశంతోపాటు విజయవాడ, గుంటూరు పట్టణాల్లో తాగునీరు కలుషితంపై డయేరియా బారిన పడిన ఘటనలపై మంత్రులు.. అధికారుల వివరణ కోరారు. తాగునీటి సరఫరా పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా మరమ్మతులు అవసరమైతే తక్షణమే చేయాలని ఆదేశించారు.

త్వరితగతిన ప్రాజెక్టుల పూర్తి : మంత్రి ఫరూఖ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఫరూఖ్

పిఎంజెవికె కింద 2104-19 టిడిపి హయాంలో మంజూరైన రూ.643.54 కోట్ల విలువైన 77 ప్రాజెక్టులను వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూఖ్ పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ఎలాంటి పురోగతి లేని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులివ్వాలని మైనార్టీ సంక్షేమశాఖ కార్యదర్శి హర్షవర్ధన్‌కు సూచించారు. సచివాలయంలోని మూడో బ్లాక్‌లో శుక్రవారం ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రం తరపున కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధం చేయాలన్నారు. వక్ఫ్‌బోర్డుకు రూ.కోట్లు ఆస్తులున్నాయని, వాటిని కాపాడేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. గతంలో ముస్లిం యువత కర్నూలు, కడపలో కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. మైనార్టీల ఆర్థిక, జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. విదేశీ విద్యకు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం విదేశీ విద్యగా నామకరణం చేశామన్నారు.

హెచ్‌ఓడిలు, కార్పొరేషన్లకు కత్తెర?

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. అవసరం లేని వాటిని మూసివేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 70కిపైగా వివిధ కార్పొరేషన్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇవి కాకుండా మరికొన్ని కాగితాలపైన ఉన్నట్లు సమాచారం. వీటిని నిర్వహించేందుకు ఏకంగా 194 మంది శాఖాధిపతులు ఉన్నారు. అంటే ఒక్కో సంస్థకు సగటున ఐదుగురు వరకు సీనియర్ అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే అధికారుల భారం తగ్గించుకునేందుకు కొన్ని కార్పొరేషన్లను రద్దు చేయడం, మరికొన్నింటిని విలీనం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. కార్పొరేషన్లకు సంబంధించి ఒక్క సాధారణ పరిపాలన శాఖలోనే 18 మంది హెచ్‌ఓడీలు ఉండగా, వ్యవసాయ అనుబంధ శాఖల్లో తొమ్మిదిమంది హెచ్‌ఓడిలు, విద్యా రంగంలో మరో తొమ్మిది మంది, ఆర్థికశాఖలో ఏడుగురు, ఆరోగ్య శాఖలో ఎనిమిది మంది, హోంశాఖలో 17 మంది, నీటిపారుదల శాఖలో 27 మంది చొప్పున ఉన్నారు. వీరిలో కొందరు ఐఎఎస్ అధికారులు కాగా, మరికొందరు ఇతర అఖిల భారత సర్వీసు అధికారులు ఉన్నారు. కార్పొరేషన్ల కుదింపు చర్యల ద్వారా ఈ భారం కూడా తగ్గించుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

నామినేటెడ్ పదవులకు పోటీ

మరోవైపు కార్పొరేషన్ల పదవులకు పోటీ పెరుగుతోంది. ఈ మేరకు కిందిస్థాయి నుండి ఒత్తిడి తీవ్రమౌతున్నట్లు సమాచారం, ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా నామినేటెడ్ పదవుల పందారాన్ని ప్రారంభించాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పలువురు మంత్రులు, ఇతర నేతలు ఇప్పటికే కోరినట్లు సమాచారం. దీనికి సంబంధించిన కసరత్తు ఒకటి, రెండు రోజుల్లోనే ప్రారంభయయ్యే అవకాశం ఉందని సమాచారం.

గవర్నరు కార్యదర్శిగా హరిజవహర్ లాల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నరు కార్యదర్శిగా 2005 బ్యాచ్ ఐఎఎస్ అధికారి హరిజవహర్ లాల్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ పోస్టుకు ముగ్గురు అధికారుల పేర్లను పరిశీలించిన ప్రభుత్వం చివరికి హరిజవహర్ లాల్ వైపు మొగ్గు చూపింది. వీటితోపాటు మైన్స్, ఇండస్ట్రీస్, కామర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ (ఎఫ్‌ఎసి)గా ఎస్‌ఎన్ యువరాజ్, స్కూల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ (ఎఫ్‌ఎసి) కమిషనరుగా బి శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనరు (ఎఫ్‌ఎసి)గా నిధిమీనా, ఎపిడిడిసిఎఫ్ ఎమ్‌డి (ఎఫ్‌ఎసి)గా ఎంఎం నాయక్‌ను నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఫైర్ సర్వీసెస్ డిజిగా శంఖబ్రత బాగ్చీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌గా శంఖబ్రత బాగ్చీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం విజయవాడలోని గవర్నర్‌పేటలో వున్న ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయన ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఫైర్ సర్వీసెస్‌లో పనుల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా వుంచుతామని ఈ సందర్భంగా శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. ప్రజలు నేరుగా 9440906254కు వాట్సాప్ ద్వారా గానీ, ఎస్‌ఎంఎస్‌ల ద్వారా గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.

వాసుదేవరెడ్డి ఇంట్లో సిఐడి సోదాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ బేవరేజ్ కార్పొరేషన్ మాజీ ఎమ్‌డి వాసుదేవరెడ్డి ఇంట్లో సిఐడి అధికారులు సోదాలు నిర్వహించారు. తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని వాసుదేవరెడ్డి విల్లాపై సిఐడి దాడులు చేసి కీలకమైన డ్యాక్యుమెంట్లను తీసుకెళ్లింది. వైసిపి ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతోపాటు పెద్దయెత్తున అక్రమ ఆస్తులను కూడబెట్టుకున్నట్లు ఆయనపై వున్న ఆరోపణలపై సిఐడి కేసు నమోదు చేసిన విషయం తెలిసింది. వారం రోజుల క్రితం హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి నివాసంపై దాడులు చేసిన సిఐడి తాజాగా కుంచనపల్లిలోని ఆయన విల్లాలో సోదాలు నిర్వహించారు.

నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని సమాధానం చెప్పాలి

- వైఎస్ షర్మిల డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్‌టిఎ ప్రతిష్టను దిగజార్చేలా నీట్ పేపర్ లీక్ ఘటనపై ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ స్కామ్ జరిగిందని, అన్ని ఆధారాలతో సహా బయటపడినా.. విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రధాని ఎందుకు క్షమాపణ చెప్పలేదని ఆమె ప్రశ్నించారు.

2024 నీట్ పరీక్షల్లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పిసిసి ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. డాక్టర్లు కావాలని ఆశపడ్డ 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోందన్నారు. పరీక్షకు ఆలస్యంగా వస్తే గ్రేస్ మార్కులు ఎలా ఇస్తారు? రెండు నిమిషాలు అదనపు సమయం ఇవ్వొచ్చు కదా? అని ఆమె ప్రశ్నించారు. నీట్ పేపర్ లీకేజీ మొత్తం బిజెపి అధికారంలో ఉండే బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే జరిగిందన్నారు. పేపర్ లీకేజీపై చంద్రబాబు, జగన్ ఎందుకు స్పందించలేదన్నారు. పేపర్ లీకేజీపై వెంటనే సిబిఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

అన్ని కమిటీలూ రద్దు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఉన్న కమిటీలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల తెలిపారు. పార్టీ బలోపేతానికి త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

రైతులను ఆదుకునేందుకు సత్వరమే రూ.319.77 కోట్లు

- మరో 50 రోజులు అదనంగా ఉపాధి పనులు
- కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసిన అజయ్‌జైన్



కేంద్ర కరువు బృందంతో సమావేశంలో రాష్ట్ర విపత్తులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ తదితరులు

పజాశక్తి - అమరావతి బ్యూరో

రబీ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర బృందం సహాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని రాష్ట్ర విపత్తులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ విజ్ఞప్తి చేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఆయన శుక్రవారం కేంద్ర కరువు బృందంతో సమావేశమై రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు. 6 జిల్లాల్లోని 63 మండలాలు తీవ్ర కరువు మండలాలు, 24 మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించినట్లు వివరించారు. రైతులను ఆదుకోవడానికి తక్షణ సహాయంగా సత్వరమే రూ.319.77 కోట్లు అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం కింద అదనంగా మరో 50 పనిదినాలను కల్పించాలని కేంద్ర బృందానికి అజయ్‌జైన్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని కరువు ప్రభావిత మండలాల్లో నాలుగు రోజులుగా పర్యటించిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన సిఇఒ, రైతు సంక్షేమశాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహాన్ నేతృత్వంలోని సభ్యులు పొన్నుస్వామి, సునీల్ దుబే, చిన్మయ్ పుండ్లికరావు గోత్కరే, ఆశిష్‌పాండే, అరవింద్‌కుమార్ సోని, మన్నూజి ఉపాధ్యాయ్ ఎస్‌సి కశ్యప్, మదన్‌మోహన్ మౌర్య, అనురాధ బట్నా.. స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్, ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్‌తో చర్చించారు.

రితేష్ చౌహాన్ మాట్లాడుతూ.. కరువు కారణంగా పంట నష్టం జరిగిన రైతులను అన్ని విధాలా ఆదుకునేలా చూస్తామన్నారు. జిల్లాల్లో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ కరువు పరిస్థితుల వాస్తవికతను తెలియజేస్తున్నాయని, అదే విధంగా క్షేత్రస్థాయిలో రైతులు కరువు వల్ల జరిగిన నష్టాన్ని వివరించారని తెలిపారు. త్వరగా కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించి వీలైనంత త్వరగా ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరు సి హరికిరణ్, రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్‌శాఖ కమిషనరు సి శ్రీధర్, పశు సంవర్ధకశాఖ డైరెక్టరు ఆర్ అమరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిజిపిగా ద్వారకా తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్ర డిజిపిగా ద్వారకా తిరుమలరావు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో మొదట ఆయన పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డిజిపి ఛాంబర్‌కు వెళ్లి నూతన డిజిపిగా సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. అడిషనల్ డిజిలు శంకరబత్ర బాగ్చీ, కెఎల్ మీనా, అతుల్ సింగ్, ఐజి వినీత్ బ్రిజ్ లాల్, శ్రీకాంత్, డిఐజి రాజకుమారి, నవీన్‌జెట్టి, మోహన్‌రావు తదితరులు ద్వారకా తిరుమలరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ద్వారకా తిరుమలరావు ప్రస్థానం

గుంటూరు జిల్లాకు చెందిన ద్వారకా తిరుమలరావు 1989 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. మొదట కర్నూలు ఎఎస్‌పిగా పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణలోని కామారెడ్డి, ధర్మవరంలలో ఎఎస్‌పిగా పనిచేశారు. నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్‌పిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఎస్‌పిగా అనంతపురం, కడప, మెదక్ జిల్లాల్లో చేశారు. అలాగే విజయవాడ రైల్వే, సిఐడి, సిబిఐ విభాగాల్లోనూ ఎస్‌పిగా పనిచేశారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లలో డిఐజిగా పనిచేశారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజిగా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనరుగా, రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జూన్ నుంచి ఇప్పటి వరకు ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డిగా పనిచేశారు.

ఉపాధి నిధులను దారిమళ్లించొద్దు

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధి హామీ నిధులతో హార్టీకల్చర్‌ను అభివృద్ధి చేయడానికి వినియోగిస్తామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే చెప్పడమంటే కూలీల నిధులను ధనిక రైతులకు మళ్లించినట్లే అవుతుందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటువంటి నిర్ణయాన్ని అమలు చేస్తే కూలీలకు నష్టం జరిగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆ ఆలోచనను విరమించుకోవాలని సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కరువు కాటకాల వల్ల ఉపాధి దొరకక, గ్రామాల్లో వ్యవసాయ పనులు లేక, ఉన్న పనులకు యంత్రాలను వినియోగించడం వల్ల సుమారు 20 లక్షల మంది వ్యవసాయ కార్మికులు వలస పోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉపాధి హామీకి నిధులు పెంచాల్సింది పోయి ఇతర పనులకు మళ్లించడం వల్ల పేదలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ కోసం మరో వెయ్యి కోట్లు నిధులు అదనంగా కేటాయించి పని దినాలు పెంచాలని రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందాన్ని కోరినట్లు పేర్కొన్నారు. ఉపాధి నిధులను హార్టీకల్చర్‌కు మళ్లించకుండా ఉపాధి హామీకి అధిక నిధులు కేటాయించి, పని దినాలు పెంచడం ద్వారా వలసలను అరికట్టేందుకు కృషి చేయాలని ప్రభుత్వానికి వ్యవసాయ కార్మిక సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు.

మత్స్యకార వేషధారణలో అసెంబ్లీకి నరసాపురం ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమగోదావరి జిల్లా)



జాలరీ వేషధారణలో అసెంబ్లీకి వెళ్తున్న నాయకర్

మత్స్యకార వేషధారణలో నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అసెంబ్లీకి వెళ్లారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేందుకు ఆయన ఈ వేషధారణలో అసెంబ్లీకి చేరుకున్నారు. నెత్తికి ఎర్రని తువ్వాలు, నడుముకి చేపలు వేసుకునే తాటాకు బుట్ట, కుడి చేతిలో వల, ఎడమ చేతిలో చేపలు, పంచె, రబ్బరు చెప్పులతో తమ సామాజిక వృత్తిని ప్రతిబింబించేలా కన్పించారు. మత్స్యకార సామాజిక తరగతికి చెందిన వారిని కాబట్టి ఇలా అసెంబ్లీకి వెళ్తున్నానని, మత్స్యకారుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని తెలిపారు.



ఎమ్మెల్యేలతో జగన్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభ ఆవరణలో తమకు కేటాయించిన కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలతో వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొద్దిసేపు సమావేశమయ్యారు. గతంలో పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో ఉండి ప్రస్తుతం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో ఇకముందు సమావేశాలకు హాజరవ్వాలా? లేదా? అనే అంశంపై చర్చించారు. శనివారం పులివెందుల పర్యటన ఉన్న నేపథ్యంలో ఆయన నేరుగా అక్కడకు వెళతారని తెలిసింది. స్పీకరు ఎన్నిక అనంతరం వెళతారా, లేదా అనేది వైసిపి శాసనసభాపక్షం స్పష్టత ఇవ్వలేదు.

చీఫ్ విప్‌గా ధూళిపాళ్ల ?

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ ప్రభుత్వ చీఫ్ విప్‌గా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌ను టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంపిక చేసినట్లు సమాచారం. ధూళిపాళ్లకు మంత్రిగా అవకాశం కల్పించాలని బాబు తొలుత భావించారు. పొత్తులో భాగంగా గుంటూరు జిల్లా నుంచి జనసేనకు కేటాయించడంతో ఆ అవకాశం లేకుండా పోయింది. దీంతో ధూళిపాళ్లకు చీఫ్ విప్‌గా అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

అతిసార విజృంభణ

(మొదటి పేజీ తరువాయి)

నీటిని ఫిల్టరైజేషన్, క్లోరినైజేషన్ చేయకపోవడం, ఇతర కారణాలతో ఈ వ్యాధి విజృంభించిందనే చర్చ జరుగుతోంది.

కలెక్టర్, ఎంఎల్‌ఎ పరామర్శ

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, డిఎం అండ్ హెచ్‌ఓ ఎం.సుహాసిని శుక్రవారం జగ్గయ్యపేటలోని ప్రభుత్వాస్పత్రిలో బాధితులను పరామర్శించారు. అనంతరం షేర్ మహ్మద్‌పేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షేర్ మహ్మద్‌పేటలో నాలుగు, జగ్గయ్యపేటలో మరికొన్ని అతిసార కేసులు నమోదయ్యాయని తెలిపారు. బాధిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సిపిఎం జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి ఎస్.నాగమణి డిమాండ్ చేశారు.

కర్నూలు జిల్లాలో చాబోలులో 20 మందికి అస్వస్థత

కర్నూలు జిల్లా జూపాడుబంగ్లా మండలం చాబోలు గ్రామంలో అతిసారంతో దాదాపు 20 మంది అస్వస్థతకు గురయ్యారు. గత వారం రోజులుగా కొంతమంది వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. గురువారం రాత్రి నుండి గ్రామంలో ఎక్కువమందికి వాంతులు, విరేచనాలు అవుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వైద్యాధికారులు గురువారం రాత్రి నుంచే గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆరుగురికి వాంతులు, విరేచనాలు అధికంగా అవుతుండడంతో వారిలో ఐదుగురు నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రిలోనూ, ఒకరు ప్రయివేటు ఆస్పత్రిలోనూ చికిత్స పొందుతున్నారు. మిగతా వారికి గ్రామంలోని వైద్యశిబిరంలోనే చికిత్స అందిస్తున్నారు. తాగు నీటి ట్యాంకులను నెలల తరబడి శుభ్రం చేయకపోవడంతో నీరు కలుషితమై ఈ సమస్య తలెత్తిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అతిసార ప్రబలడానికి కారణాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

సిపిఎం అభిమాని సావిత్రమ్మ మృతి



- అనారోగ్యంతో హైదరాబాద్‌లో కన్నుమూత
- నేడు శ్రీకాకుళంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సిపిఎం అభిమానురాలు సావిత్రమ్మ (90) కన్నుమూశారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమె శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాద్ విద్యానగర్‌లోని పెద్ద కుమారుడు స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియలు శనివారం ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం పట్టణంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సావిత్రమ్మకు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె భర్త అప్పారావు 1981లోనే చనిపోయారు. పెద్దకొడుకు జ్యోతిశ్వరరావు సిపిఎంలో పనిచేస్తూ పోస్టల్ యూనియన్ నాయకులుగా ఉన్నారు. రెండో కుమారుడు బాబూరావు తెలంగాణ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ఆఫీసు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు జయరాం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ఆఫీసు కార్యదర్శిగా ఉన్నారు. భౌతికకాయాన్ని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి, జూలకంటి రంగారెడ్డి, డిజి నరసింహారావు, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, పి ప్రభాకర్, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి తదితరులు నివాళులర్పించారు.



విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో సావిత్రమ్మ భౌతికకాయానికి పూలమాల వేస్తున్న సిహెచ్.బాబూరావు, చిత్రంలో ఆమె కుమారులు బాబూరావు, జయరాం, సిపిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, దడాల సుబ్బారావు తదితరులు

సావిత్రమ్మ మరణం పార్టీకి తీరని లోటు : వి. శ్రీనివాసరావు

పార్టీ అభిమానిగా ఉంటూ తన కుటుంబం మొత్తాన్ని సిపిఎంతోనూ, ప్రజాతంత్ర ఉద్యమంతోనూ అంటిపెట్టుకుని ఉండేలా చేసిన జానీ సావిత్రమ్మ మరణం తీరని లోటని సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, పూర్వ కార్యదర్శి పి మధు అన్నారు. విజయవాడ సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో సంతాపసభ నిర్వహించారు. సావిత్రమ్మ చిత్రపటానికి శ్రీనివాసరావు, మధు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆమె ఇంటికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరొచ్చినా పార్టీ గురించే మాట్లాడేవారని అన్నారు. సావిత్రమ్మ, తన తల్లి ఇద్దరూ ఎంతో సాన్నిహిత్యంగా ఉండేవారని పేర్కొన్నారు. ఆమె మృతిపట్ల రాష్ట్ర కమిటీ తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆమె కుమారులకు సానుభూతిని ప్రకటించారు. మధు మాట్లాడుతూ.. ఆమె చనిపోయే వరకూ ఎర్రజెండాను అంటిపెట్టుకుని ఉండేవారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె హరికిషోర్, పి మురళీకృష్ణ, కె స్వరూపరాణి, బిఆర్ తులసీరావు, జయరాం పాల్గొన్నారు.

విజయవాడలో ఘననివాళి

హైదరాబాద్ నుంచి సావిత్రమ్మ భౌతికకాయం శుక్రవారం రాత్రి 11.38 గంటలకు విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయానికి చేరుకుంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, ప్రజానాట్య మండలి నాయకులు అనిల్, ప్రజాశక్తి సిజిఎం వై.అచ్యుతరావు, సిఐటియు నాయకులు పి.రోజా తదితరులు ఆమెకు నివాళులర్పించారు.



సావిత్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వి శ్రీనివాసరావు, పి మధు, వై వెంకటేశ్వరరావు, హరికిషోర్, జయరాం తదితరులు

తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు అవుట్‌లెట్లు : దక్కన్ చాయ్ సిఇఒ

హైదరాబాద్ : వచ్చే ఏడాది మార్చి కల్లా తెలుగు రాష్ట్రాల్లో దక్కన్ చాయ్ అవుట్‌లెట్లను రెట్టింపు చేస్తామని శ్రేయాస్ గ్రూపు ఛైర్మన్ జి శ్రీనివాస్ రావు, దక్కన్ చాయ్ సిఇఒ జి వీరన్న తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం తమకు 220 దక్కన్ చాయ్ అవుట్‌లెట్‌లు ఉన్నాయని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలు సహా ఒడిస్సా, కర్నాటకలో తమ కార్యకలాపాలు ఉన్నాయని.. త్వరలోనే మహారాష్ట్ర, తమిళనాడుకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 1000 ఫ్రాంచైజీ స్టోర్లకు విస్తరించాలనేది తమ ప్రధాన లక్ష్యమన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.84.60 లక్షల విలువ గల నాలుగు పనులకు నిట్ నెం.01-04/టిఓ/టెండర్లు/2024-25, తేది: 19.06.2024 ద్వారా టెండర్లు ఆహ్వానించటమైనది. పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 04.07.024 వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ) విభాగము, బాపట్ల

DIPRNo:13575/CL/ADVT/1/1/2021-22

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రొసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.మాత ఎనర్జీ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. మాత ఎనర్జీ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	11-02-2002
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U40109AP2002PLC038483
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	503, టోపాజ్ బిల్డింగ్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500082.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	31-05-2024
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	31-05-2024 (NCLT ఆర్డర్ తేది) (సదరు ఆర్డర్ కాపీ 18-06-2024 నాడు NCLT రిజిస్ట్రీ నుండి లిక్విడేటర్ గారికి అందజేయబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ. E-Mail : rp.mataenergy@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	18-07-2024 (18-06-2024 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **31-05-2024**న M/s. **మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. **సదరు ఆర్డర్ కాపీ 18-06-2024 నాడు NCLT రిజిస్ట్రీ నుండి లిక్విడేటర్ గారికి అందజేయబడినది.** ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **18-07-2024**న లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రొసెస్ ఫారమ్‌ల డౌన్‌లోడ్ విభాగం నుండి https://ibbi.gov.in/home/downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 22-06-2024
ప్రదేశం : హైదరాబాద్

కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. మాత ఎనర్జీ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 2024

రిజిస్టర్డ్ & హెడ్ ఆఫీస్:
పి.బి.నెం.599, మహావీర సర్కిల్, కంకనాడి,
మంగుళూరు-575 002, దక్షిణ కన్నడ జిల్లా.

ఫోన్ : 0824-2228103
ఫ్యాక్స్ : 0824-2228142
ఇ-మెయిల్ : legal.recovery@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com

డిమాండ్ నోటీసు
విజయవాడ - భవానీపురం బ్రాంచి

ఋణగ్రహీతలు/హామీదారుల యొక్క పేర్లు: 1) శ్రీ తమ్మిన శివ శంకరరావు, తండ్రి: శ్రీ సింహాచలం, 2) శ్రీమతి తమ్మిన సత్యవతి, భర్త: శ్రీ తమ్మిన శివ శంకరరావు, నెం.1 మరియు నెం.2 ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం. 302, సెకండ్ ఫ్లోర్, "శ్రీ జోషిత సదన్", సాయి శ్రీ ప్లాజా దగ్గర, గుండపు రమణమ్మ స్ట్రీట్, 10వ లేన్, గుండపు చలపతిరావు కాలనీ, భారత్‌మాత మందిర్ రోడ్డు దగ్గర, నందమూరి నగర్, విజయవాడ-520001.

మీలోని నెం. 1) శ్రీ తమ్మిన శివ శంకరరావు మరియు **మీలోని నెం. 2) శ్రీమతి తమ్మిన సత్యవతి** ఉమ్మడి ఋణగ్రహీతలుగా మా **విజయవాడ-భవానీపురం బ్రాంచ్** వద్ద **రూ.34,00,000.00** కొరకు **PSTLA/C NO. 8137001800003001, DATED 09.01.2020** క్రింద రుణాన్ని వినియోగించుకున్నారు. అవి **07.01.2024 w.e.f. 09.03.2022 తేదీన** నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది మరియు సంబంధిత పార్టీలకు **28.05.2024**న బ్యాంక్ అధీకృత అధికారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) & (3) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI చట్టం క్రింద చర్య తీసుకోబడింది. సదరు డిమాండ్ నోటీసు పైన తెలిపిన చిరునామాకు తిరుగు రసీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది, అందువలన SARFAESI చట్టం 2002లోని విధానాలను పరిశీలించడం ద్వారా ఈ నోటీసు రూపంలో డిమాండ్ నోటీసు అంశాలను మేము ప్రచురించినాము. **PSTL A/C NO. 8137001800003001** క్రింద **27.05.2024 నాటికి మిగిలిన మొత్తం రూ.43,30,176.82/- (అక్షరాల నలభై మూడు లక్షల ముప్పై వేల నూట డెబ్బై ఆరు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే)** + తేది: **09.05.2024** నుండి వర్తింపుతో **9.90%** వంతున భవిష్య రేట్ నెల వారి చక్రవడ్డీతో మీరు చెల్లించవల్సియుంది. మీరు సదరు మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) సంక్షిప్త వివరణ

విజయవాడ, నందమూరి నగర్, భారత్‌మాత మందిర్ రోడ్డు, గుండపు చలపతిరావు కాలనీ, 10వ లేన్, గుండపు రమణమ్మ స్ట్రీట్, సాయి శ్రీ ప్లాజా దగ్గర, డోర్ నెం.43-106-5 దగ్గర, ఆర్.యల్.పి.నెం. 261/2010, ఆర్.యస్.నెం. 28/2 నందు 400.00 చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.154, 146 లో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 40.00 చ॥గ॥ల స్థలము మరియు అందలి "శ్రీ జోషిత సదన్" రెండవ అంతస్తులో 896.00 చ॥అ॥ మరియు 100 చ॥అ॥ కామన్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302 మరియు 100 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావదాస్తి.

ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులు ముగిసేలోగా మీ రుణ బాధ్యతను పూర్తిగా చెల్లించడంలో మీరు విఫలమైన సందర్భంలో బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిగా పైన తెలిపిన సెక్యూరిటీలు అమలు చేయుటకు నేను ఉద్దేశిస్తున్నాను. తదుపరి, బహిరంగ వేలము లేదా టెండర్లు కోరుట కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే తనఖా విడిపించుకొనుటకు సమయం అందుబాటులో ఉంటుందని చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాము.

ప్రదేశం : మంగుళూరు
తేది : 21.06.2024

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

పంజాబ్ & సింధ్ బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
(బ్రాంచి: విజయవాడ #29-13-7/1, గ్రౌండ్ ఫ్లోర్, యల్ఎ రెసిడెన్సీ, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002

SARFAESI Act, 2002 లోని సెక్షన్ 13(4) యొక్క సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) ఇంటరెస్ట్ రూల్స్, 2002లోని రూల్ 8(1) క్రింద **స్వాధీనతా ప్రకటన**

SARFAESI Act, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) తో చదువుకునే సెక్షన్ 13(2)లోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ **పంజాబ్ & సింధ్ బ్యాంక్** అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా **రూ.1,95,23,827 (అక్షరాల ఒక కోటి తొంభై ఐదు లక్షల ఇరవైమూడు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు 29.02.2024 వరకు వడ్డీతో కలుపుకొని ప్లస్ 01.03.2024 తేదీ నుండి వడ్డీ మరియు ఛార్జీలతో సహా తిరిగి చెల్లించవలసిందిగా **ఋణగ్రహీత: శ్రీ కూరెళ్ళ యశ్వంత్ & శ్రీ కూరెళ్ళ చక్రిబాబు & మిస్ కూరెళ్ళ గౌతమి & శ్రీమతి కూరెళ్ళ శైలజ,** నివాసం: డోర్ నెం.58/1/2, వన్ టౌన్ సెంటర్, సాయిబాబా టెంపుల్ వెనుకవైపు, గొల్లపూడి, విజయవాడ-521225 వారిని కోరుతూ **ది.31.01.2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్‌లో సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **ది.18-06-2024న స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు / తనఖాదారుకు / హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఆస్తితో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా **రూ.1,95,23,827 (అక్షరాల ఒక కోటి తొంభై ఐదు లక్షల ఇరవైమూడు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు 29.02.2024 వరకు వడ్డీతో కలుపుకొని ప్లస్ 01.03.2024 తేదీ నుండి వడ్డీ మరియు ఛార్జీలతో **పంజాబ్ & సింధ్ బ్యాంక్, విజయవాడ బ్రాంచి విజయవాడ-520002** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను / తనఖాదారును / హామీదారును, సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి యొక్క వివరములు

1) (17-09-2014 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 5616/2014 ప్రకారము ఆస్తి) విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామము, ఆర్.యస్.నెం.198/2, సమీప డి.నెం. 22-58/1-2 నందు 200.22 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ ఫ్లాట్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **ఇబ్రహీంపట్నం యస్ఆర్ఓ యొక్క న్యాయపరిధిలోని ఆస్తి మరియు ఆస్తికి హద్దులు: ఉత్తరం:** అనంత పున్నమ్మ ఆస్తి; **పడమర:** 33 అ॥ రోడ్డు; **తూర్పు:** ఫ్లాట్ నెం.7, 8; **దక్షిణం:** కూరెళ్ళ శైలజా ఆస్తి.

2) (31-05-2007 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 3418/2007 ప్రకారము ఆస్తి) విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామము, ఆర్.యస్.నెం.198/2, సమీప డి.నెం. 22-58/1-2 నందు 200.22 చ॥గ॥ విస్తీర్ణములోని జి+1 ఫ్లోర్ రెసిడెన్షియల్ ఇంటి స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **ఇబ్రహీంపట్నం యస్ఆర్ఓ యొక్క న్యాయపరిధిలోని ఆస్తి మరియు ఆస్తికి హద్దులు: ఉత్తరం:** నా చేత పి.వెంకటేశ్వరరెడ్డికి అమ్మిన ఆస్తి; **పడమర:** 33 అ॥ రోడ్డు; **తూర్పు:** ఫ్లాట్ నెం.7, 8; **దక్షిణం:** ఫ్లాట్ నెం.5.

3) (06-03-2020 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 2054/2020 ప్రకారము ఆస్తి) విజయవాడ, భవానీపురం, సి బ్లాక్, సమీప డి.నెం.76-16-28/2, యస్.నెం.24/2, వాసవి ప్లాజా, మొదటి అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.4 కి సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం.3 బై డక్ట్; **పడమర:** ఫ్లాట్ నెం.5 బై డక్ట్; **తూర్పు:** వరండా; **దక్షిణం:** శూన్యాకాశము.

చరాస్తి యొక్క వివరములు


ISUZU DMAX 2WD CBC HR Vehicle with reg No AP39TS4151, Chassis No. M3GTFR546LBC00736 and Engine No AAA818.

తేది: 18-06-2024, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, పంజాబ్ & సింధ్ బ్యాంక్

---

1 నుంచి ఆగస్టు 31 వరకు
డయేరియా నియంత్రణపై ప్రచారం

● సిఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జులై 1 నుంచి ఆగస్టు 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయం నుంచి సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డయేరియా నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యారోగ్య, మున్సిపల్ శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో గుంటూరు, విజయవాడ, కాకినాడ, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో డయేరియా ప్రబలి అనేకమంది అనారోగ్యంపాలై ఆస్పత్రుల్లో చేరారని, ఫిర్యాదులతో ఒకరు డయేరియాతో మరణించారని పేర్కొన్నారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సిఎస్ ఆదేశించారు. రాష్ట్రంలో 217 తాగునీటి వనరుల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించగా, వాటర్ కంటామినేషన్ ఉన్నట్లు తేలిందని అన్నారు. ఆయా వాటర్ సోర్సుల్లో వెంటనే నీటి కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను నీరభ్‌కుమార్ ప్రసాద్ ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నీటి నాణ్యత పరీక్షలను పెద్దయెత్తున నిర్వహించాలని, నూరు శాతం డ్రింకింగ్ వాటర్ సోర్సులను తనిఖీ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. డయేరియా నియంత్రణపై ఈ నెల 24 నుంచి 30 వరకు గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పిహెచ్‌సి, జిల్లా స్థాయిలో అందరూ స్టేక్ హోల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో డయేరియా నియంత్రణకు సంబంధించి మున్సిపల్ కమిషనర్లను బాధ్యులు చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

మంత్రి ఆరా..

జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఎం.సుహాసిని, వైద్యాధికారి అనిల్‌కుమార్ నేతృత్వంలో బృందాలు ఆ ప్రాంతాన్ని సందర్శించి వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు.

త్వరలో వస్త్ర వ్యాపారంలోకి శ్రేయాస్ గ్రూప్

హైదరాబాద్ : త్వరలోనే వస్త్ర వ్యాపారంలోకి ప్రవేశించనున్నట్లు శ్రేయాస్ గ్రూపు ఛైర్మన్ జి శ్రీనివాస్ రావు తెలిపారు. ఆగస్టు 15న మెన్స్‌వేర్ స్టోర్లను ప్రారంభించనున్నామన్నారు. ముందుగా తిరుపతి, మదనపల్లి, చిత్తూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సిఆర్‌డిఎపై అప్పుల భారం

● ఏడాదికి అసలు, వడ్డీ కింద రూ.400 కోట్లు
● నోటీసులు ఇస్తున్న బ్యాంకర్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఆర్‌డిఎ అప్పుల వలలో చిక్కుకుంది. గత పదేళ్లకాలంలో 5600 కోట్ల రూపాయల మేరకు సిఆర్‌డిఎ అప్పులు చేసింది. దీనిలో బాండ్ల రూపంలో తెచ్చినవే రూ.2000 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల నుండి రూ.1600 కోట్లు తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ వేర్వేరు రూపాల్లో మరో రూ.2000 కోట్లు తీసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బ్యాంకుల కన్సార్టియం నుండి కూడా కొంత మొత్తం తెచ్చారు. గత ఐదేళ్లలో రూ.3200 కోట్ల వరకు అప్పులు తెచ్చినట్లు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం బ్యాంకు నుండి ఎనిమిదేళ్ల కాలపరిమితితో తీసుకున్న అప్పులపై ఇటీవల బ్యాంకర్లు సిఆర్‌డిఎను సంప్రదించారు.. అప్పులకు తొలి ఐదేళ్లు మారటోరియం ఉంది. గత ఏడాదికి ఆ గడువు ముగిసింది. దీంతో గతేడాది రూ.320 కోట్ల వరకూ వడ్డీల రూపంలో చెల్లించారు. ఇప్పుడు అసలు కూడా కలుస్తోంది. దీంతో మొత్తంగా ఏడాదికి రూ.500 కోట్ల వరకూ చెల్లించాల్సి ఉంది. గత ఐదేళ్లలో పనులు నిలిపేయడంతో పెద్దగా నిధుల అవసరం రాలేదు. కానీ సిఆర్‌డిఎలో ఉన్న సచివాలయం, ఇతర ఆస్తులను తాకట్టుపెట్టి కొంత డబ్బు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని అమరావతికి వినియోగించకుండా ఇతర అవసరాలకు మళ్లించారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో రాజధానికి అప్పటీసుకునే సమయంలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఇతర వ్యాపార సముదాయాలు నాలుగేళ్లలో అందుబాటులోకి వస్తాయని, దాని ద్వారా కొంత ఆదాయం వస్తుందని హామీల్లో చూపించారు. అవి నిలిచిపోయాయి. దీంతో ఊహించిన ఆదాయం రావడం గగనమైంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నుండి అదే వచ్చే నెల నుండి అప్పు, అసలు కలిపి చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ గురువారం సిఆర్‌డిఎ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఈ అంశంపైనా చర్చ జరిగింది. నిధుల అంశం ప్రభుత్వానికి వదిలివేయాలని, వెంటనే కార్యాచరణకు అవసరమైన ప్లాను రూపొందించాలని, ఎక్కడ ఏం చేస్తే బాగుంటుందో 15 రోజుల్లో నివేదిక తయారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఎన్నిక

● ఛైర్మన్‌గా సాయి శ్రీనివాస్, సెక్రటరీ జనరల్‌గా చిరంజీవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఛైర్మన్‌గా ఎల్ సాయి శ్రీనివాస్ (ఎస్‌టియు), సెక్రటరీ జనరల్‌గా ఎస్ చిరంజీవి (ఎపిటిఎఫ్ 1938) ఎన్నికయ్యారు. విజయవాడలోని ఎస్‌టియు కార్యాలయంలో జరిగిన ఫ్యాప్టో సెక్రటేరియట్‌లో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. కో-ఛైర్మన్లుగా కె నరహరి (డిటిఎఫ్), బి మనోజ్‌కుమార్ (బిటిఎ), చందోలు వెంకటేశ్వర్లు (ఎస్‌సి, ఎస్‌టియుఎస్), కె ప్రకాష్‌రావు (అప్టా)లను ఎన్నుకున్నారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్ వెంకటేశ్వర్లు (యుటిఎఫ్), కె భానుమూర్తి (ఎపిటిఎఫ్ 257), వి శ్రీనివాసరావు (ఎపిహెచ్‌ఎంఎ), కోశాధికారిగా చింతల సుబ్బారావు (ఎస్ఎ అసోసియేషన్), సెక్రటరీలుగా ఎంఎస్ ఇనూమ్ బాషా (రుటా), డి మధుసూదనరావు (ఎపిఆర్ఐటిఎ)లను ఎన్నుకున్నారు. అనంతరం విద్యారంగ సమస్యలపై నూతన కార్యవర్గం చర్చించింది. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని జిఓ 117ను రద్దు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా నిర్వహించాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, 2008, 1998 డిఎస్‌సి ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని పలు తీర్మానాలు చేసింది.

అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా)



ధూళిపాళ్ల బ్రహ్మయ్య (ఫైల్)

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం అబ్బూరులో శుక్రవారం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన ధూళిపాళ్ల బ్రహ్మయ్య (47) తన ఎకరం పొలంతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి సాగు చేస్తున్నారు. ప్రతిఏడూ నష్టాలే వస్తుండడంతో సుమారు రూ.20 లక్షల వరకూ అప్పులయ్యాయి. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన బ్రహ్మయ్య గురువారం అర్ధరాత్రి ఇంటికి సమీపంలోని తన పొలానికి వెళ్లారు. ఆయన ఇంటి నుండి బయటకు వెళ్లడాన్ని కుమారులు గమనించినా ఏదో పని మీద వెళ్తున్నాడులే అనుకున్నారు. ఎంతసేపటికీ మళ్లీ ఇంట్లోకి రాకపోవడంతో అనుమానం వచ్చి పొలం వద్దకు వెళ్లి చూశారు. అప్పటికే బ్రహ్మయ్య పురుగుల మందు తాగి పడిపోయి ఉన్నారు. వెంటనే సత్తెనపల్లిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు ఇంటర్ వరకూ చదివి ఆపేసి వ్యవసాయంలో తండ్రికి సహకారంగా ఉంటుండగా, రెండో కుమారుడు బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు

పేరు మార్పులో
ఎవరి బలవంతమూ లేదు : ముద్రగడ

ప్రజాశక్తి - కిర్లంపూడి (కాకినాడ జిల్లా)

తన పేరు మార్పులో ఎవరి బలవంతమూ లేదని మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత, వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం అన్నారు. పిఠాపురంలో జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను ఓడించకపోతే తన పేరును మార్చుకుంటానని ఎన్నికల ముందు ముద్రగడ సవాల్ చేశారు. ఎన్నికల్లో పవన్ గెలిచిన నేపథ్యంలో పేరు మార్పునకు గెజిట్‌కు దరఖాస్తు చేసుకున్నానని గతంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరించారు. తాజాగా గెజిట్ విడుదల కావడంతో ఆయన శుక్రవారం కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని తన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎవరి ఒత్తిడితోనో పేరు మార్పునకు దరఖాస్తు చేసుకోలేదని, తన సొంత నిర్ణయంతోనే పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకున్నానని తెలిపారు. ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కల్యాణ్ కృషి చేయాలన్నారు. కాపులకు న్యాయం చేయాలని కోరారు. జనసైనికులు తనపై బూతులతో దాడులు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని సూచించారు. తన రాజకీయ జీవితంలో ఇలాంటి దాడులు ఎన్నడూ చూడలేదన్నారు. ప్రతిపక్షాలపై దాడులు జరగకుండా జనసైనికులకు పవన్‌కల్యాణ్ సూచనలు చేయాలని కోరారు.చేశారు.

గ్రూప్-2 మెయిన్స్‌కు అదనపు సమయం ఇవ్వాలి : డివైఎఫ్ఐ విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నిర్వహించనున్న గ్రూప్-2 ప్రధాన పరీక్షకు మరికొంత అదనపు సమయం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న విజ్ఞప్తి చేశారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం విజయవాడలోని పూలే, అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. జులై 28 నుంచి ప్రధాన పరీక్ష నిర్వహిస్తామని ఎపిపిఎస్‌సి ప్రకటించిందని తెలిపారు. ఇటీవల ఎన్నికలు జరిగిన దృష్ట్యా అభ్యర్థులు ప్రిపరేషన్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే సిలబస్ విస్తృతి ఎక్కువగా ఉందని వివరించారు. ఈ రెండు కారణాల దృష్ట్యా గ్రూప్-2 ప్రధాన పరీక్షను రెండు నెలలపాటు వాయిదా వేయాలని కోరారు. సంఘం అధ్యక్షులు వై రాము అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కెఎఫ్ బాబు, యుఎస్ఎన్ రాజు, ఎన్ నాగేశ్వర రావు, రమణ, సహాయ కార్యదర్శులు వీరణాల, శివ తదితరులు పాల్గొన్నారు.

వేలం వాయిదా ప్రకటన

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం.H948, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ
ఫోన్: 0866-2433379, 2411555, 9247818008

బ్యాంకునకు కాకుల రామకృష్ణ తండ్రి: రంగారావు వారి లోను నెం. 042213003692 ఇంటి నెం.77-83-9 నందు స్థిరాస్తి మరియు పిల్లా శ్రీకాంత్, తండ్రి:దుర్గారావు, డోర్ నెం. 42-27-5A లోన్ నెం. 00043 0141000397 నందు గత స్థిరాస్తులకు బకాయి వసూలుకై ది.08-06-2024 న ప్రచురించిన వేలము ప్రకటనను అనుసరించి ది. 30-6-2024 న నిర్వహించ వలసిన వేలము ది. 01-7-2024 నకు వాయిదా వేయబడినది.

తేది:21-6-2024
విజయవాడ
సం/- సేల్ ఆఫీసర్

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీసు: చోల క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600 032, తమిళనాడు

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, చట్టం క్రింద మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు. డిమాండ్ నోటీసుల బట్వాడాను నివారించుటకు రుణగ్రహీతలుకు క్రింది సంతకందారు డిమాండ్ నోటీసును గోడకు అతికించారు మరియు రూల్స్ ప్రకారం ప్రచురిస్తున్నారు. డిమాండ్ నోటీసుల్లో ఉన్న సమాచారం ఇందు దిగువ ఇవ్వబడుచున్నది:

క్ర.సం	రుణగ్రహీత& సహ-రుణగ్రహీతల పేరు& చిరునామా	రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసు తేదీ& బకాయి మొత్తాలు	ఆస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ
1	**లోన్ ఖాతా నం.లు:** హెచ్ఎల్02విజెఐ000033398. **1. శ్రీ/ శ్రీమతి జుజ్జువరపు యువరాజు, 2. శ్రీ/ శ్రీమతి జుజ్జువరపు ఇజ్రా, 3. శ్రీ/శ్రీమతి కుందేటి ప్రత్యూష, అందరి నివాసం:** డోర్ నం.7-78, కటూరు, వుయ్యూరు, గాంధీ బొమ్మ సెంటర్, వుయ్యూరు-521 164, ఆం.ప్ర.; **మరియు:** డోర్ నం.20-64-3, పామరు, కృష్ణా ఎన్‌టిఆర్ విగ్రహం, పామర్రు-521 157, ఆం.ప్ర.	₹ 30,00,000/-	17.06.2024, **11.06.2024** నాటికి **రూ.30,97,739/-** - (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే)	కృష్ణా జిల్లా, పామర్రు ఎస్ఆర్ఒ, పామర్రు మండలం, పామర్రు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పామర్రు గ్రామం: అన్ని ఈసిమెంట్ హక్కులతో ఆర్.ఎస్.నం.59-8, డోర్ నం.20-64-3 దగ్గర, ప్లాట్ నం.24- ఇందులో పూర్తి విస్తీర్ణం 143.8చ.గ.లు గల ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఒరుగంటి శ్రవంతి ప్లాట్ నం.13గల 8.06మీ.ల ఆస్తి; **దక్షిణం:** పంట బావి, 14.94మీ.లు; **పడమర:** 12 మీ.లు వెడల్పు రోడ్డు; 8.00మీ.లు; **ఉత్తరం:** ప్లాట్ నం.23 ఆస్తి; 15.01మీ.లు.
2	**లోన్ ఖాతా నం.లు:** హెచ్ఎల్01జెఐ000043307. **1. శ్రీ/ శ్రీమతి మహ్మద్ నదీమ్, 2. శ్రీ/శ్రీమతి మహ్మద్ ఇబ్రహీం, 3. శ్రీ/ శ్రీమతి మహ్మద్ అమ్ముల్లా, 4. శ్రీ/శ్రీమతి మహ్మద్ సలీమ్, అందరి నివాసం:** 6-777/2/2బి, డెంగ్యూ నగర్, రాప్స్ స్కూల్, జగ్గయ్యపేట-521 175, ఆం.ప్ర.; **మరియు:** ఆర్.ఎస్.నం.58/2డి, డోర్ నం. 6-1112/10 దగ్గర, (రెండవ అంతస్తు) ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3, "ఎస్‌విఎస్ టవర్స్", వార్డు నం.8, మార్కెట్ రోడ్‌కు ఎదురు రోడ్డు, జగ్గయ్యపేట్ మున్సిపాలిటీ, కృష్ణా జిల్లా, హై కోర్టు & సుజికి షోరూమ్ దగ్గర, జగ్గయ్యపేట, ఆం.ప్ర.	₹ 20,19,000/-	17.06.2024, **11.06.2024** నాటికి **రూ.21,42,889/-** - (రూపాయలు ఇరువై ఒక లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే)	**ఎ-షెడ్యూలు: ఐటెం నం.1:** కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-డిస్ట్రిక్ట్, జగ్గయ్యపేట ఎస్ఆర్ఒ, జగ్గయ్యపేట్ టౌన్& మండలం, సుజుకి షోరూమ్ దగ్గర, డోర్ నం.6-1112/10 దగ్గర, ఆర్.ఎస్.నం.58/2డి, ప్లాట్ నం.1&2, ఏదైతే ఎక.0.06 సెంట్లు 163చ.లింకులు లేదా 298.33చ.గ.లకుగాను ఎక.0.18 సెంట్లు 500చ.లింకులు; **సరిహద్దులు:** ఎక.0.06 సెంట్లు 163చ.లింకులు (లేదా) 298.33చ.గ.లు సైటు; **తూర్పు:** దోపుద్దలపుడి వెంకట శివ సాయి రామ్ సైటు- 89.6అ.లు; **దక్షిణం:** ఐటెం నం.2-30అ.లు; **పడమర:** ఇతరుల సైటు-89.6అ.లు, **ఉత్తరం:** 30అ.ల వెడల్పు రోడ్డు-30అ.లు; **ఐటెం నం.2:** జగ్గయ్యపేట్ టౌన్& మండలం, సుజుకి షోరూమ్ దగ్గర, ఆర్.ఎస్.నం.58/2డి, విస్తీర్ణం ఎక.0.00 సెంట్లు 783చ.లింకులు లేదా 37.916చ.గ.లు సైటు; **తూర్పు:** దోపుద్దలపుడి వెంకట శివ సాయిరామ్ సైటు 8.75అ.లు; **దక్షిణం:** వైదేహి ఎంక్లేవ్ అపార్టుమెంట్-39అ.లు; **పడమర:** ఇతరుల సైటు-8.75అ.లు; **ఉత్తరం:** ఐటెం నం.1-39అ.లు; పై 1వ & 2వ ఐటెంల పూర్తి విస్తీర్ణం ఎక.0.06 సెంట్లు 946చ.లింకులు లేదా 335.24చ.గ.ల సైటు దేనిలో నైతే 27చ.గ.ల విడదీయలేని మరియు సూచించలేని భాగం. **బి-షెడ్యూలు:** పై ఐటెం నం.లు 1&2 సైటులలో, స్టిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండవ, మూడవ అంతస్తులతో **ఎస్‌విఎస్ టవర్స్** పేరున ఒక అపార్టుమెంట్ భవనము దేనిలోనైతే 2 బెడ్ రూములు, ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియాతో 1182చ.అ.లు, కార్‌పార్కింగ్ 80అ.లుతో ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-3, **మొత్తం** 1262చ.అ.లు. **సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై; **దక్షిణం:** మెట్లు; **పడమర:** ఒపెన్ టు స్కై; **ఉత్తరం:** ఒపెన్ టు స్కై. అన్ని ఈజిమెంట్ హక్కులతో.

రుణగ్రహీతలను అనేకసార్లు డిమాండ్ నోటీసులు పంపి కోరినప్పటికీ బకాయి మొత్తాలను చెల్లించనందున, కోరునది ఏమనగా, ఈ ప్రచురణ తేదీ నుండి **60 రోజుల్లోగా** ఇందు పై పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాలను వర్తించబడు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు మరియు చెల్లించు రియలైజేషన్ తేదీ వరకు దానిపై వ్యయాలతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు గమనించాల్సింది ఏమనగా, రుణగ్రహీతలచే వారి సెక్యూర్డ్ అసెట్స్‌గా స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ డెట్స్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ నుండి రుణగ్రహీతలచే రుణ సదుపాయం పొందియున్నారని దయచేసి గమనించగలరు. సెక్యూర్డ్ క్రెడిటర్ సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటకు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను కలిగియున్నారు దానితోపాటు చట్టం క్రింద అందుబాటులోగల ఇతర అంశాల దృష్ట్యా అమ్మకం రూపేనా రుణగ్రహీతలు బదిలీచేయలేరు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం మరియు ట్రాన్స్‌ఫర్ హక్కులతో దానిని స్వాధీనంకు ముందు **అటాచ్ మరియు/లేదా సీలు**కు కూడా అధికారాలు కలిగియున్నారు. సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలు కవరుచేయుటకు అమ్మకం ద్వారా తగినన్ని మొత్తాలు రాని పిమ్మట

మిగతా బకాయిలను రాబట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ విడిగా లీగల్ ప్రొసీడింగ్ అమలుచేయ ఆస్కారం ఉంటుంది, మరియు ఏదేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులోగల అన్ని ఇతర రెమెడీస్ యొక్క అదనపు మరియు స్వతంత్రంగా రెమెడీ కలిగియుంటారు.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)కు రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది మరియు తదుపరి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే, ఆస్తులను అమ్మకం, లీజు, లేదా బదిలీచేయుట నుండి నిషేధింపబడినారు.మరియు ఎవరైనా సదరు నియమాలను ఉల్లంఘించినచో, సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద శిక్ష పడుటకు బాధ్యులగుదురు. డిమాండ్ నోటీసు కాపీ క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు అవసరమైతే, రుణగ్రహీతలు దానిని ఏదేని పనిదినమున పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును.

సం/-
ప్రదేశం : విజయవాడ, ఆంధ్రప్రదేశ్
తేది: 17.06.2024

అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING

రిజిస్టర్డ్ ఆఫీసు: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266
బ్రాంచ్ ఆఫీసు: జి-కార్ప్ టెక్‌పార్క్, 8వ అంతస్తు, కాసర్ వడవలి, ఘోడ్‌బందర్ రోడ్, థానే, ఎంహెచ్-400601

డిమాండ్ నోటీసు (సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు యొక్క సబ్‌స్టిట్యూట్ సేవలు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ABHFL) నుండి వారు పొందిన రుణ వసతులను తిరిగిచెల్లింపులో డిఫాల్ట్ చెందినందున, వారి రుణ ఖాతాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కంపెనీ యొక్క పుస్తకాలో **నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌**గా వర్గీకరించబడినవి. ఆ తరువాత, సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనట్లుగా సదరు మొత్తం మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతో కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను తిరిగిచెల్లించమని వారిని డిమాండ్‌చేస్తు మరియు సదరు రుణగ్రహీతలను కోరుతూ వారి చివరిగా తెలిసిన చిరునామాపై ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం)లోని సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసులను** ABHFL జారీచేసింది. అయితే, సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (SARFAESI రూల్స్)లోని రూల్ 3 ప్రకారం ప్రచురణ ద్వారా కూడా డిమాండ్ నోటీసు అందించబడుతున్నది.

క్ర.సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత& హామీదారు/సహ-హామీదారు పేరు & చిరునామా& రుణ ఖాతా నెం.	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది	ఈ తేది నాటికి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయివున్న మొత్తం
1	**1) తోకల వీర వీణాకాత శివపార్వతీ,** గ్రౌండ్ ఫ్లోర్, పాత ఎం వార్డ్-17, ప్రస్తుత ఎం వార్డ్ నెం.23, ఫ్లాట్ నెం-102, డోర్ నెం.23/ 238-1, ఫ్లాట్ నెం.24, ఎస్ఎఫ్ నెం.26, గెలాక్సీ ఎన్‌క్లేవ్, కొట్టి రామారావు స్ట్రీట్, ఆర్‌వార్డ్ నెం-5 కృష్ణ యూనివర్సిటీ క్యాంపస్-2 దగ్గర, బాచుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **2) చైతన్య చలమలశెట్టి,** గ్రౌండ్ ఫ్లోర్,పాత ఎం వార్డ్-17, ప్రస్తుత ఎం వార్డ్ నెం.23, ఫ్లాట్ నెం-102, డోర్ నెం.23/ 238-1, ఫ్లాట్ నెం.24, ఎస్ఎఫ్ నెం.26, గెలాక్సీ ఎన్‌క్లేవ్, కొట్టి రామారావు స్ట్రీట్, ఆర్‌వార్డ్ నెం-5 కృష్ణ యూనివర్సిటీ క్యాంపస్-2 దగ్గర, బాచుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **3) తోకల వీరా వెంకట శివపార్వతీ,** 19/257-7-1ఎ, లక్ష్మణరావుపురం, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్ర ప్రదేశ్-521001, **4) చైతన్య చలమలాశెట్టి,** 19/257-7-1ఎ, లక్ష్మణరావుపురం, లక్ష్మణ రావుపురం, మచిలీపట్నం, క్రిష్ణ, ఆంధ్రప్రదేశ్-521001. **5) తోకల వీర వెంకట శివపార్వతీ,** 26/43, అరవగూడెం, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **6) తోకల వీర వేంకట శివ పార్వతీ,** కెరాఫ్ కళ్యాణి టౌన్ షిప్ కళ్యాణి టౌన్‌షిప్, డోర్ నెం 21/229-3, డిఎస్‌పి ఆఫీస్ ఎదురుగా బచ్చుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **7) చైతన్య చలామలశెట్టి,** కెరాఫ్ కళ్యాణి టౌన్ షిప్ కళ్యాణి టౌన్‌షిప్, డోర్ నెం 21/229-3, డిఎస్‌పి ఆఫీస్ ఎదురుగా బచ్చుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001, **రుణ ఖాతా నెం:** LNVIJ0HL-04180005872 & LNVIJ0HL-04180005873	03.06.2024	13.06.2024	**రూ.13,63,258.78/-** (రూపాయలు పదమూడు లక్షల అరవైమూడువేల రెండువందల యాభైఎనిమిది& డెబ్బైఎనిమిది **మాత్రమే**) 04.06.2024 వరకు బాకీపడిన అసలు, బకాయిల రూపంలో (ఆలస్యంగా చెల్లించిన మొత్తానికి చార్జీలు) మరియు వడ్డీ.

స్థిరాస్తి / తనఖాపెట్టిన ఆస్తుల వివరణ: గ్రౌండ్ ఫ్లోర్, గెలాక్సీ ఎన్‌క్లేవ్, డోర్ నెం.23/ 238-1, ఫ్లాట్ నెం.24, ఎస్ఎఫ్ నెం.26, పాత ఎం వార్డ్-17, ప్రస్తుత ఎం వార్డ్ నెం.23, కృష్ణ యూనివర్సిటీ క్యాంపస్-2 దగ్గర, కొట్టిరామారావు స్ట్రీట్, బాచుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521001లోని 256చ.గ.లకుగాను 30చ.గ.ల విస్తీర్ణపు ఫ్లాట్ ఏరియాతో ఫ్లాట్ నెం.102 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్, మెట్లు, **దక్షిణం:** ఒపెన్ టు స్కై.

మేము ఈ నోటీసు వెలువడిన తేదీ నుంచి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు మాకు చెల్లించాల్సిన బకాయిలు దానిపై తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు, చార్జీలు, వ్యయాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నాం, విఫలమైతే, ఖర్చు మరియు పర్యవసానాలకు సంబంధించి పూర్తిగా మీ రిస్క్‌తో సెక్యూర్డు ఆస్తిని స్వాధీనం చేసుకోవడం మరియు విక్రయించడం మాత్రమే పరిమితం కాకుండా సెక్యూరిటీ ఇంట్రెస్ట్‌ను అమలు చేయడానికి మాకు స్వేచ్ఛ ఉంటుంది.
దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, కంపెనీ వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సదరు సెక్యూర్డు అసెట్స్‌ను అమ్మకం, లీజు, ఇతరత్రా రూపంలో బదిలీ నుండి మీరందరూ నిషేధించబడినారు. మీరు పేర్కొన్న సెక్షన్ యొక్క ఏదైనా ఉల్లంఘన SARFAESI చట్టంలోని సెక్షన్ 29 మరియు / లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల క్రింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయబడును.
దయచేసి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) ప్రకారం, ABHFLయొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ABHFL ద్వారా వెచ్చించిన ఖర్చులతో కలిపి విక్రయం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీ కంటే ముందు ఎప్పుడైనా ABHFLకి చెల్లించబడితే, ఈ సెక్యూర్డు అసెట్స్ ABHFL ద్వారా విక్రయించబడవు లేదా బదిలీ చేయబడదు మరియు సెక్యూర్డు అసెట్ బదిలీ లేదా విక్రయం ABHFL ద్వారా తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేది: 22-05-2024 ప్రదేశం : క్రిష్ణా
సం/- అధీకృత అధికారి (ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్
మీ ఆశయపు ఖాతా
(ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)

జోనల్ ఆఫీసు: 07-01-58, కాన్‌కోర్స్ హౌస్, లాల్‌బంగ్లా ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500 012.
రిజిస్టర్డు ఆఫీసు: ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్టు రోడ్), సెహమల్‌పూర్, కాజ సరాయి, హర్హువా, వారనాశి, యు.పి.-221 105.

"అనుబంధం-4-ఎ" (రూల్ 8(6) కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు తాకట్టుదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/చార్జ్‌చేయబడినది, దేనినైతే **ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్,** (ఇందు తదుపరి "సెక్యూర్డ్ క్రెడిటర్"గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారిచేత నిర్మాణాత్మక స్వాధీనంచేసుకోబడినది, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు& వ్యయాలతోపాటు దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను రికవరీచేయుట కొరకు ఇ-వేలం ద్వారా "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. మేము బహిరంగ ఇ-వేలంను మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహిస్తాము.

క్ర.సం.	రుణఖాతా నం.	రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారు (ఆస్తి యజమాని) పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు మొత్తాలు& తేది	స్వాధీనతా తేది & విధానం	తేదీ నాటికి బకాయి మొత్తాలు	రిజర్వు ధర/ ధరావత్తు
1.	154214000 0006596	పులవర్తి జీవనాథం తండ్రి రమేష్ పులవర్తి (రుణగ్రహీత) పులవర్తి కరుణ భర్త రమేష్ పులవర్తి (హామీదారు/ తాకట్టుదారు)	₹ 3,44,572/- 05/02/2024	16/05/2024 లాంఛనప్రాయం	₹ 3,96,345.25/- 19/06/2024	₹ 8,49,958/- ₹ 84,995/-

ఆస్తుల వివరణ: గురజ గ్రామం, మండలం-ముదినెపల్లి (ఎండి), జిల్లా-కృష్ణా (ఆం.ప్ర)-521325 వద్ద ఆర్ఎస్ నం.215/1, పాత డోర్ నం.9ı79. తూర్పు: పులవర్తి నాగేశ్వర రావు ఆస్తి, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: ఆర్.సి.ఎం.చర్చి సైటు, దక్షిణం: పంచాయతీ రోడ్డు.

ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	23-07-2024	బిడ్స్ & పత్రాలు సమర్పించు ప్రదేశం	బ్రాంచి ఆఫీసు: డోర్ నం.7-1-24/2/సి, 5వ అంతస్తు, ధన్వి సురభి కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నం.సి-1419 దగ్గర, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట, హైదరాబాద్-500016.
బిడ్ పెంపుదల మొత్తాలు	₹ 10,000/-	ఇ-వేలం తేది& సమయం	పరిశీలన తేది& సమయం: 18.07.2024 & 19.07.2024

పాల్గొనుటలో ఆసక్తిగల వారు/బిడ్డరుదారులు ఇ-వేలం ప్రక్రియలో పాలుపంచుకొనుటకు నియమనిబంధనలతోపాటు తదుపరి వివరాల కొరకు దర్శించండి:https://www.bankeauctions.com & https://www.utkarsh.bank మరియు వీరిని కూడా సంప్రదించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది: **శ్రీ నితీష్ అగర్వాల్ మొబైల్ : 9910034036, ఇ-మెయిల్:** nitin.agarwal@utkarsh.bank

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) క్రింద ఇది చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన కూడా.
రుణగ్రహీత(లు)/ తాకట్టుదారు మరియు హామీదారు(లు)కు చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన.

నియమాలు& నిబంధనలు: 1. సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఇ-వేలం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" మరియు "నో కోర్స్" ప్రాతిపదికన సెక్యూర్డ్ క్రెడిటర్ తరపున నిర్వహించబడుతుంది మరియు అధీకృత అధికారికి సమాచారం ఉన్నంత వరకు సదరు ఆస్తులపై రుణభారాలు లేవు. బ్యాంకుకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలతో ఆస్తి విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయిలు/హక్కులు/బకాయిలు కొరకు ఏదేని విధంగా బాధ్యులు కారు. 2. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు, బిడ్ పత్రాలు, పాన్ కార్డు కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు రిసొల్యూషన్, ఫోటో ఐడి మరియు రుజువు చిరునామాలను, **"అధీకృత అధికారి, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" కరెంట్ అకౌంట్ నం.1375200000000003 ఐఎఫ్ఎస్‌సి యుటికెఎస్0001375, చిరునామా: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, డి37/37, బదాదేవ్, స్పైస్ కెసిఎం వారనాశి-221002,** బ్రాంచి: **గొద్వాలియా** పేరున ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తుతోపాటు దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. ఆన్‌లైన్ బిడ్ ఒకసారి సమర్పించిన తరువాత, దానిని ఉపసంహరించుకోలేరు. తదుపరి, ఏదేని ధరావత్తును బిడ్డరుదారుచే దాఖలుచేయబడినచో, ఇ-మెయిల్ nitin.agarwal@utkarsh.bank పై క్యాన్సలేషన్ చెక్ యొక్క కాపీతో ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి యొక్క రిఫరెన్స్ నం./యుటిఆర్‌ను పంపవలసిందిగా కోరబడుచున్నది.
3. కొనుగోలుదారులు మాత్రమే వాలిడ్ యూజర్ ఐడి/పాస్‌వర్డ్ కలిగియున్న మరియు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లించిన ఆమోదం కలిగియున్న వారే, ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కొరకు అర్హత కలిగియుంటారు.

తేది: 22.06.2024,
ప్రదేశం: హైదరాబాద్

సం/- (అధీకృత అధికారి)
ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

సంపాదకీయం

ఇప్పుడా కరువు పరిశీలన..?

గత ఏడాది రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితుల పరిశీలనకు ఒకవైపు వర్షాలు..మరో వైపు ఖరీఫ్ పనులకు రైతులు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించడం విస్తుగొలుపుతోంది. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి అన్నదాతలు, గ్రామీణ ప్రజల ఇక్కట్ల గురించిన శ్రద్ధ ఏపాటిదో ఇది తేటతెల్లం చేస్తోంది. కరువు సాయం కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగా కేంద్ర ప్రభుత్వం 'స్పందించి', బృందాన్ని ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయి పరిశీలనకు పంపే సమయానికి మరుసటి ఏడాది రుతుపవనాలు వచ్చేశాయి. బుధ, గురు వారాల్లో కేంద్ర బృందం పర్యటించి కరువును 'అంచనా' వేసింది. వర్షపు జల్లుల మధ్యే కర్నూలు జిల్లాలో బృందం పర్యటించింది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో అనంతపురం జిల్లాలో రైతులు పంట పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఆ పనుల మధ్యే రైతులతో బృందం సభ్యులు మాట్లాడారు. నెల్లూరు జిల్లాల్లో మెట్ట ప్రాంతాల్లో కరువు బృందం పర్యటన సాగింది. కరువు తీవ్రతపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లు తిలకించారు. కర్నూలు, శ్రీ సత్యసాయి, నెల్లూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

ఆరు జిల్లాల్లోని 87 మండలాల్లో కరువు నెలకొందని, రబీ సీజన్‌లో పంటలు దెబ్బతిన్నాయని సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర అధికారులు తెలిపారు. 2.52 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, రైతులు రూ.228 కోట్ల మేర నష్టపోయారని వివరించారు. 'శనగ, జొన్న పంటల దిగుబడి 75 శాతం వరకు తగ్గిపోయింది. సాగుచేసిన ప్రతి ఎకరాకు బీమా సదుపాయం కల్పించాలి. 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, డ్రిప్పులు, స్ప్రింక్లర్ పైపులు అందించాలి. పంట నష్టపరిహార పరిమితిని రెండు హెక్టార్ల నుండి నాలుగు హెక్టార్ల వరకు పెంచాలి. నష్టపరిహారాన్ని ఎకరాకు రూ.నాలుగు వేల నుంచి రూ. పది వేలకు పెంచాలి. పశుగ్రాసం లేక పశువుల పోషణ భారంగా మారిందని, దాణాలేక అల్లాడుతున్నాయని పాడి రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. పశుగ్రాసాన్ని సబ్సిడీతో అందివ్వాలి' అని కరువు బృందం సభ్యులను కోరారు. సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి సాయం అందేలా ప్రతిపాదనలు పంపిస్తామని బృందం సభ్యులు ఎప్పటి మాదిరిగానే హామీ ఇచ్చారు. కరువు ప్రాంత రైతాంగానికి ఈ తంతు బాగా తెలిసిందే!

నిరుడొచ్చిన కరువు గురించి పరిశీలనా బృందాలను ఈ ఏడాది పంపించినంత 'ఉదారత్వం' కేంద్ర ప్రభుత్వానిది! తమది రైతు ప్రభుత్వమని గట్టిగా బాకాలూదిన గత రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇవ్వవలసిన ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం చెల్లించకపోవడం మరో వంచన. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రంలో నిరంతర కరువు పీడిత ప్రాంతాల్లోని వ్యవసాయదారుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమానుష వైఖరికి ఇదో నిదర్శనం. కేంద్రం నుండి సహాయం రాలేదన్న పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదు. పేరుకు డ్రౌట్ మాన్యువల్ వున్నప్పటికీ దాన్ని అమలు చేసిన పాపాన పోలేదు. కరువు, వరదలు, తుపాన్లు సంభవించినపుడు బాధితులకు కేంద్రం ఇచ్చే సహాయం వారి దయాదాక్షిణ్యం కాదు. అది బాధ్యత. ఇటువంటి సందర్భాల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం కోసం రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు గట్టిగా కృషి చేయాలి. కానీ సిపిఎం, సిపిఐ, వామపక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్నాయి. వారి మెతక వైఖరి మూలంగానే కేంద్ర పాలకులకు ఈ రాష్ట్రం అంటే చులకనగా ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ మనుగడకు ఈ రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీల మద్దతు కీలకంగా ఉన్న ఈనాటి పరిస్థితులలోనైనా వారి వైఖరి మారాలి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన నిధులను రప్పించాలి. రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానానికి పోయిన వైసిపి పార్లమెంటులో తనకున్న బలంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి. అలాగాకుండా ఈ మూడు పార్టీలు గత పదేళ్ల మాదిరిగా బిజెపికి వంత పాడితే రాష్ట్ర ప్రజలు సహించబోరు. ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో అప్పుడు తప్పక చెబుతారు. తస్మాత్ జాగ్రత్త!

మహనీయుల మాట



నీ కష్టాన్ని చూసి
ఇంకెవరో నవ్వితే నవ్వనీ...
ఏం పర్వాలేదు.
కానీ నువ్వు మాత్రం
ఇంకొకరి కష్టాన్ని చూసి
ఎప్పుడూ నవ్వకు.

చార్లీ చాప్లిన్

Charlie Chaplin

యూరో పార్లమెంటు ఎన్నికలు - ప్రమాద సూచికలు

వ్యాఖ్య


యూరోపియన్ పార్లమెంటుకు జూన్ 9న జరిగిన ఎన్నికలు పచ్చి మితవాద పార్టీలు ప్రముఖ శక్తిగా ఆవిర్భవించడానికి దారితీశాయి. ఈ పార్టీలలో అనేకం పెట్టుబడిదారీ అనుకూలత, వలస ప్రజానీకంపై వ్యతిరేకత కలిగినవి. అంతేగాక పర్యావరణం గురించి కూడా సందేహాస్పద పాత్ర పోషించేవి. నేటి ప్రపంచీకరణ అనంతర వాతావరణంలో ఈ ఫలితాలు ప్రమాదకర సంకేతాలుగా వున్నాయి. మధ్యేవాద మితవాద కన్సర్వేటివ్ శక్తిగా వున్న యూరోపియన్ పీపుల్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తన ఓట్ల వాటాను, సీట్లను కూడా నిలబెట్టుకోలేక పోయింది. వామపక్ష మధ్యేవాద సోషలిస్టులు ప్రజాతంత్ర వాదులతో కూడిన ప్రగతిశీల కూటమి ఓట్ల వాటాను స్వల్పంగానూ (ఒక శాతం), సీట్లను (నాలుగు) కోల్పోయింది. కార్పొరేట్ అనుకూలమైన 'రీన్యూ యూరప్' (పునరుద్ధరణ) కూటమి చాలా తీవ్ర స్థాయిలో నాలుగు శాతం ఓట్లను (23 సీట్లను) కోల్పోయింది. వామపక్షాలు, పర్యావరణ వాదుల బృందం 'జియుఇ/ఎన్‌జిఎల్' ఒక సీటును, 0.2 శాతం ఓట్లను పోగొట్టుకుంది. ఇంకా ఇతర వివిధ హరితవాద పార్టీలు కలసి మొత్తం 20 సీట్ల వరకూ కోల్పోయాయి.

పచ్చి మితవాద పార్టీలు ప్రధానంగా విజయాలు సాధించాయి. ఆ పార్టీల ప్రాతినిధ్యం 30 సీట్లకు పైగా పెరిగింది. 720 మంది సభ్యులున్న యూరోపియన్ పార్లమెంటులో ఈ పచ్చి మితవాద పార్టీలకు 145 స్థానాలు దక్కాయి. అంటే దాదాపు నాలుగో వంతు. మితవాదులు, పచ్చి మితవాదులకు కలసి ఇప్పుడు 331 స్థానాలయ్యాయి. ఇతరులు అనే పేరుతో వున్న 55 మందిలోని అనేకమందిని కలిపితే (వీరిలో చాలామంది మితవాద భావాల పట్ల సానుభూతి కలిగినవారు) మితవాద పక్షం బలీయమైన శక్తి అవుతుంది. యూరప్‌లోని మూడు ప్రధాన దేశాలు/ఆర్థిక వ్యవస్థలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీల్లో పచ్చి మితవాద పార్టీలు ఇలా మెరుగైన ఫలితాలతో ముందుకు రావడం ప్రమాద సూచికే. జర్మనీలో డచ్‌లాండ్ ఆల్టర్నేటివ్ (ఎ.ఎఫ్.డి) 16 శాతం ఓట్లు తెచ్చుకుని రెండవ అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. పాలక సోషల్ డెమోక్రాట్లను మూడో స్థానానికి నెట్టింది. ఫ్రాన్స్‌లో మేరీ లీపెన్ నాయకత్వంలోని రసెంబ్లెమెంట్ నేషనల్ లేదా నేషనల్ ర్యాలీ దేశాధ్యక్షుడు మాక్రాన్ కన్నా రెట్టింపుగా 32 శాతం ఓట్లు తెచ్చుకుంది. ఇటలీలో ప్రధాని గ్లోరియా మెలోనీ 'ఫ్రటెల్లి డి ఇటాలియా' 29 శాతం ఓట్లు తెచ్చుకుని మళ్లీ ప్రధాన రాజకీయ శక్తిగా పునరావిర్భవించింది.

పొదుపు పోట్లతో కుదుపు

సోషల్ డెమోక్రాట్లు, కన్జర్వేటివ్‌లు అధికారంలో వున్న చోట్ల అనుసరించిన 'పొదుపు' చర్యల ఫలితమే పచ్చి మితవాద పార్టీల ఈ విజయం. వారు ఆ పేరుతో సామాజిక సంక్షేమ పథకాలను తీవ్రంగా కోత కోశారు. పదవీ విరమణ వయస్సు పెంచారు.

'జియుఇ/ఎన్‌జిఎల్' పచ్చి మితవాద పార్టీలు ప్రధానంగా విజయాలు సాధించాయి. ఆ పార్టీల ప్రాతినిధ్యం 30 సీట్లకు పైగా పెరిగింది. 720 మంది సభ్యులున్న యూరోపియన్ పార్లమెంటులో ఈ పచ్చి మితవాద పార్టీలకు 145 స్థానాలు దక్కాయి. అంటే దాదాపు నాలుగో వంతు.



మితవాదులు, పచ్చి మితవాదులకు కలసి ఇప్పుడు 331 స్థానాలయ్యాయి. ఇతరులు అనే పేరుతో వున్న 55 మందిలోని అనేకమందిని కలిపితే (వీరిలో చాలామంది మితవాద భావాల పట్ల సానుభూతి కలిగినవారు) మితవాద పక్షం బలీయమైన శక్తి అవుతుంది. యూరప్‌లోని మూడు ప్రధాన దేశాలు/ఆర్థిక వ్యవస్థలైన జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీల్లో పచ్చి మితవాద పార్టీలు ఇలా మెరుగైన ఫలితాలతో ముందుకు రావడం ప్రమాద సూచికే.

పెన్షన్లు తగ్గించారు. సామాన్య ప్రజలపై విధించిన రకరకాల పన్నులతో వారి జీవనోపాధి దెబ్బ తినిపోయింది. తత్ఫలితంగా ప్రజల్లో అసంతృప్తి పెరిగిన తీరును యూరోపియన్ కమిషన్ జరిపిన సర్వే విదితం చేసింది. 2024 వసంత కాలంలో జరిపిన ఈ సర్వేలో 46 శాతం మంది తమ జీవన స్థాయి పడిపోయిందనే అభిప్రాయం వెలిబుచ్చగా ఆరు శాతం మంది మాత్రమే మెరుగు పడిందన్నారు. జీవన వ్యయం పెరుగుదల అతి పెద్ద సమస్యగా వుందని అత్యధిక యూరోపియన్లు (31 శాతం) చెప్పారు. ఆ తర్వాత నిరుద్యోగం, ఆరోగ్య సమస్యలు (26 శాతం) పేర్కొన్నారు. ప్రజల అవసరాలను అందుకోలేకపోతున్న తమ దేశాల ప్రభుత్వాలపై 55 శాతం మంది అవిశ్వాసం వెలిబుచ్చారు. క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులపై ఆగ్రహం, ప్రధాన రాజకీయ పార్టీలపై నమ్మకం సన్నగిల్లిపోవడంతో ఎ.ఎఫ్.డి, రసెంబ్లెమెంట్ నేషనల్, ఫ్రటెల్లి డి ఇటాలియా వంటి పచ్చి మితవాద పార్టీలు పెరుగుదల సాధ్యమైంది. ప్రధాన స్రవంతి వ్యవస్థాగత పార్టీలు నిరుత్సాహపర్చడం వల్లనే తాము ఎ.ఎఫ్.డికి ఓటు చేశామని జర్మనీలో జరిగిన సర్వేలో 44 శాతం మంది చెప్పారు. ఈ పచ్చి మితవాద పార్టీలు ప్రజల అసంతృప్తిని ఆర్థిక విధానాలపై నుంచి దృష్టి మళ్లిస్తున్నాయి. ఇస్లాంపై ద్వేషం (ఇస్లామోఫోబియా), వలస వచ్చిన వారిపై వ్యతిరేకత ఉధృతంగా ప్రచారం చేశాయి. సమాజంలో తీవ్ర విచ్ఛిన్నాలు సృష్టించాయి. యూరోపియన్ యూనియన్‌పై తమ వ్యతిరేకతను కూడా అవి తగ్గించేశాయి. పై రెండు రకాల స్రవంతులను మిళితం చేసేట్టయితే యూరోపియన్ యూనియన్ పరిధిలో వలస జీవులపై మరింత కఠినతర వైఖరి తీసుకుంటామని వాగ్దానం చేశాయి. పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడ్డమనే తమ మూకుమ్మడి నమ్మకం ఆధారంగా అన్ని తీవ్ర మితవాద శక్తులను ఒక్కటి చేయడానికి యూరప్ లోని పాలక వర్గాలు సహాయపడ్డాయి. మితవాద యూరోపియన్ పీపుల్స్ పార్టీ జార్జియా మెలోనీ నాయకత్వంలోని నయా ఫాసిస్టు పార్టీతో పొత్తు పెట్టుకోవడం ద్వారా దానికి చట్టబద్ధత కల్పించింది. దాంతో ప్రజా ప్రతిఘటన వున్నప్పటికీ ఇ.యు లో వాణిజ్య వర్గాలకు మేలు చేసే కొన్ని చట్టాలు ఆమోదం పొందడానికి వీలు కలిగింది. జాతీయ విధానాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. పెన్షన్ సంస్కరణలపై కార్మికుల నిరసనలు, 'ఎల్లో వెస్ట్స్' నిరసనలపై దాడులకు దిగింది. ఈ నిరసనకారులపై ఇస్లామో వామపక్ష వాదులని ముద్ర వేసింది. 'సంక్షేమ బిచ్చగాళ్లయిన వలసదారులు' అని చులకన చేసింది. ఇవన్నీ అచ్చంగా లీపెన్ వాడిన పదాలే.

కొన్ని ఆశాకిరణాలు

ఈ విధమైన సమ్మేళనమే ఈ పచ్చి మితవాద పార్టీలకు ఆమోదయోగ్యత కల్పించి పునాది పెంచుకోవడానికి తోడ్పడింది. ఇటీవల జరిపిన ఒక అభిప్రాయ సేకరణలో రిపబ్లికన్ పార్టీ ఓటర్లలో యాభై శాతం మంది లీపెన్ పార్టీతో పొత్తును సమర్థిస్తున్నట్టు చెప్పారు. ఈ విధంగా ఆ చెదురుమదురు శక్తులే ప్రధాన శక్తులుగా తయారైనాయి. ఈ మొత్తం నిరాశామయ వాతావరణంలో ఒకే ఒక ఆశాకిరణం కనిపిస్తుంది. ఫిన్లాండ్‌లో వామపక్ష కూటమి (వాసెమ్మిస్టోలిట్టో) 17.3 శాతం ఓటు అదనంగా తెచ్చుకోగలిగింది. మరోవైపున పచ్చి మితవాద ఫిన్స్ పార్టీ ఓట్లు 6.2 శాతం తగ్గి కేవలం 7.6 శాతానికే పరిమితమైనాయి. డెన్మార్క్‌లో సోషల్ పీపుల్స్ పార్టీ 17.4 శాతం ఓట్లతో పెద్ద పార్టీగా వచ్చింది. ఇక్కడ పాలక సోషల్ డెమోక్రటిక్ పార్టీ 5.9 శాతం ఓట్లు కోల్పోయి 15.6 శాతం ఓట్లకే పరిమితమైంది. జర్మనీలో సహ్రా వగేనెక్ట్ నాయకత్వంలోని డై లింకె నుంచి విడిపోయిన పార్టీ బుండిస్ సహ్రా వగేనెక్ట్ (బి.ఎస్.డబ్ల్యు) ఆరు సీట్లు తెచ్చుకుని ఆశాకిరణంగా నిలిచింది. వర్గ రాజకీయాలను నొక్కి చెప్పడం ద్వారా వగేనెక్ట్ ఒక వేదికను సృష్టించగలిగింది. గ్రీస్, బెల్జియం, చెక్ రిపబ్లిక్‌లలోని కమ్యూనిస్టు పార్టీలు కూడా మంచి ఫలితాలే సాధించాయి. ఓట్ల శాతం పెంచుకున్నాయి. ఈ పార్టీలు కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిలబడ్డాయి. ప్రజల జీవనోపాధి సమస్యలలో క్రియాశీలంగా పాత్ర వహించాయి. వలస జీవుల విషయంలోనూ సరైన వైఖరి తీసుకున్నాయి. పొదుపు చర్యలపై రాజీ లేని పోరాటం నడిపాయి. ఆ విధంగా ప్రజలకు దగ్గరై వారి విశ్వాసం పొందాయి. ఈ ఫలితాలు ఆ విధమైన సూచికలుగా వున్నాయి. పోర్చుగల్, సైప్రస్‌లలోని కమ్యూనిస్టు పార్టీల ఓట్లు తగ్గుదలపై, ఫలితాలపై సమీక్షించుకుంటున్నాయి. తమ నాయకత్వంలో వర్గ పోరాటాలను మరింత సంఘటితం చేసి పార్టీ నిర్మాణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడం గురించి ఆలోచిస్తున్నట్టు తొలి స్పందనలు తెలియజేస్తున్నాయి.

ఐక్యత దిశగా అడుగులు

పచ్చి మితవాద పార్టీల పెరుగుదల యూరప్ అంతటా ప్రజానీకాన్ని ఆందోళనకు గురి చేసింది. ఈ ప్రమాదాన్ని గుర్తించి మేలొన్న వారు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఫ్రాన్స్‌లో ఫ్రాన్స్ ఇన్సోమైజ్, సోషలిస్టు పార్టీ, ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ (పి.సి.ఎఫ్)లే ఎకాలజిస్టుల వంటి వామపక్ష మధ్యేవాద, వామపక్ష శక్తులు ఒక కూటమిగా పాపులర్ ఫ్రంట్‌గా ఏర్పడ్డాయి. ఫలితాలు వచ్చాక వారంలోనే ఈ ఫ్రంట్ ఏర్పడింది. దేశమంతటా జరిగిన అనేక ప్రదర్శనలు, సభలు వాటిలో వేలకు వేల మంది పాల్గొన్న దానికి ప్రతిస్పందనగా ఈ ఫ్రంట్ ఏర్పడింది. ఈ సమీకరణలన్నింటా మితవాద శక్తుల పెరుగుదల పట్ల ఆవేదన ప్రకటిస్తూ వామపక్షాలు చేతులు కలపాలనే భావన వినిపించింది. కనీస వేతనాల పెంపు, ప్రభుత్వ సర్వీసులలో పెట్టుబడుల పెంపు, రిటైర్మెంట్ సంస్కరణల రద్దు, సంపన్నులపై పన్నుల పునరుద్ధరణ వంటి కోర్కెలతో ఈ ఫ్రంట్ ఒక ముసాయిదా ప్రణాళిక ప్రకటించింది. పొదుపు పేరిట ప్రవేశ పెట్టిన చర్యలను వెనక్కు తీసుకుని పర్యావరణ ప్రణాళిక దిశలో అడుగులు వేయాలని కోరింది. పచ్చి మితవాద శక్తుల ముప్పును తిప్పి కొట్టాలంటే ఆర్థిక విధానాలపై వారిని ఢీకొనాలి. వారి సామాజిక, సాంస్కృతిక విధానాలను సవాలు చేయాలి. దోపిడీకి గురయ్యే వారందరినీ ఐక్యం చేసి బహుముఖ పోరాటాలు నిర్వహించడం ద్వారానే ఈ పచ్చి మితవాద శక్తులను ఓడించడం సాధ్యం.

(జూన్ 19 'పీపుల్స్ డెమొక్రసీ' సంపాదకీయం)

కవిత్వం




కల్తీ సారా కాటు !

సామాన్య ప్రజలపై చేటు
కల్తీ సారా కాటు
మత్తులో కూలి బతుకులు చిత్తు
నిండు జీవితాలను బలి
తీసుకుంది
కొంప ముంచిన సారా
కల్తీ సారా కాటు
పాడు సారా
కంపు సారా
కల్తీ సారా నాటు సారా
పేద ప్రజల
జీవితాలలో శోకం నింపిన
ఈ కల్తీ సారా
ప్రాణాలతో చెలగాటం
సారా వద్దు
మానుకోవడం ముద్దు
అమాయక పేదల గోడు
ఆలకించేదెవ్వరు
జీవితాలతో ఆడుకోవడం
మనకొద్దు బిడ్డా
సారా మానుకో
విలువైన జీవితం దిద్దుకో
ఇకనైనా మేలుకో.

(తమిళనాడులో కల్తీ సారా మృతులకు నివాళి)

- ఎల్. ప్రఫుల్ల చంద్ర
సెల్ : 6300546700

జనవాక్యం



ర్యాగింగ్‌ను అరికట్టాలి

ర్యాగింగ్ అనే భూతాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకోవాలి. ఆధునిక సమాజంలో రోజురోజుకూ విచ్చలవిడితనం పెరిగి ర్యాగింగ్ ఇంకా పెరుగుతూ ఉంది. ఎంతో మంది ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. అటు తల్లి దండ్రులకు చెప్పుకోలేక ఇటు కాలేజీ యాజమాన్యానికి చెప్పలేక తిప్పలు పడుతూ చివరికి ప్రాణాలు విడుస్తున్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ చేసిన వ్యక్తికి కనీసం ఆరు నెలలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఒక్కోసారి ఫైన్ కూడా విధించవచ్చు. ఇంకా తీవ్రతను బట్టి శిక్ష పెరిగే అవకాశం వుంది. కాబట్టి దీనిని అనుసరించి ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్ చేసే ముందు ఆలోచన చేసి అలాంటి పనులు చేయకుండా ఉండే విధంగా నడుచుకోవాలి. ప్రతి ఒక్క కాలేజీ యాంటి ర్యాగింగ్ టీమ్‌ని ఏర్పాటు చేసి నిరంతరం పరిశీలన చేస్తూ ఉండాలి. కాలేజీ యాజమాన్యం దీనికి తగ్గ చర్యలు చేపట్టాలి. వ్యవస్థలో కూడా అందరూ భాగస్వామ్యం అయ్యి ర్యాగింగ్ కట్టడికి కృషి చేయాలి.

- కిరణ్ ఫిషర్

సమస్య

ఆగని రైల్వే ప్రమాదాలు - నేర్వని పాఠాలు

వి. కృష్ణమోహన్

పశ్చిమ బెంగాల్ లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు సిబ్బంది, ప్రయాణికుల మరణించడం, గాయాల పాలవడం బాధాకరం. సరిగ్గా ఏడాది కిందట చోటుచేసుకున్న అత్యంత ఘోరమైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో 296 మంది మరణించి 1100 మందికి పైగా గాయపడిన ఘటనను మరువక ముందే దేశవ్యాప్తంగా పలు దుర్ఘటనలు జరిగాయి. కచ్చితంగా చెప్పుకోవాలంటే ఒడిషా రైలు ప్రమాదం నుండి తేరుకోకముందే 40 ప్రమాదాలు జరిగాయి. నిర్వహణా లోపాల కారణంగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాక్‌లపై ఒత్తిడి పెరుగుతున్నదని, భద్రతా చర్యలు చేపట్టడం లేదని నిపుణులు ఎన్నిమార్లు మొత్తుకున్నా పాలకులు పెడచెవిన పెడుతున్నారు. పాఠాలు నేర్వడానికి, చర్యలు తీసుకోవడానికి సిద్ధపడడం లేదు. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదానికి కూడా సిగ్నల్ వ్యవస్థ పని చేయకపోవడం, కవచ్ రక్షణ వ్యవస్థ లేకపోవడమే ప్రధాన కారణాలు కావడం పాలకుల నిర్లక్ష్యంగాక మరేమిటి? ప్రజల ప్రాణాల పట్ల పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో దీనినిబట్టే తెలిసిపోతోంది.

రైల్వేలు ప్రజల ఆస్తి. ప్రజల సొమ్ముతో భారత కార్మికుల శ్రమతో భారతీయ రైల్వేలు నిర్మితమయ్యాయి. రైళ్ళు, రోడ్లు సామాన్య ప్రజలకు సరసమైన రవాణాను అందించడానికి ఉద్దేశించినవి. ఏ ప్రభుత్వమైనా తన పౌరులకు సరసమైన ధరలకు భద్రతతో అందించాల్సిన సేవలివి. అంతేగాని ప్రైవేటు కార్పొరేట్లకు లాభాలను ఆర్జించి పెట్టేలా భారతీయ రైల్వేలను ప్రైవేటీకరించకూడదు.

'కాగ్' నివేదికను పట్టించుకోరే!

రైళ్ళు ప్రయాణించే ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థను నియంత్రించే ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో పొరపాటు కారణంగా బాలాసోర్ ప్రమాదం జరిగిందని రైల్వే బోర్డు, రైల్వే మంత్రి పేర్కొన్నారు. 2017-21 మధ్య కాలంలో రైళ్ళు పట్టాలు తప్పిన ఘటనలపై కాగ్ ఇచ్చిన నివేదిక ఆ వ్యవస్థలో ఉన్న కొన్ని ప్రమాదకరమైన లోపాలను ప్రముఖంగా ఎత్తిచూపింది. రైల్వే ట్రాక్‌లలోని నిర్మాణపరమైన లోపాలను, అలాగే పాయింట్లు, లైన్లు, కర్వ్‌లు వంటి అంశాలను తనిఖీ చేసి అంచనా వేసే ట్రాక్ రికార్డింగ్ కార్ల సోదాలు 30-100 శాతం తగ్గాయని ఆ నివేదిక పేర్కొంది. పట్టాలు తప్పిన 1129 ఘటనల్లో 422 ఘటనలు ఇంజనీరింగ్ సమస్యలు (ట్రాక్‌ల నిర్వహణ సరిగా లేకపోవడం (171 కేసులు), ట్రాక్ ప్రామాణికాలు పాటించకపోవడం (156 కేసులు) వల్లే జరిగాయని పేర్కొంది. బోగీల చక్రాల్లో లోపాల వల్ల జరిగిన ప్రమాదాలు 182 ఉండగా, పాయింట్లు సరిగా నిర్దేశించక పోవడం, ఇతర పొరపాట్ల కారణంగా 275 ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది.

జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్.సి.ఆర్.బి) రికార్డుల ప్రకారం గడిచిన పదేళ్లలో జరిగిన రైలు ప్రమాదాల్లో 2.6 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 70 శాతం మంది 2017- 21 మధ్య కాలంలో మరణించారు.



రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించాలి. వ్యవస్థాగత లోపాలను సరిదిద్దాలి. ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐ.ఆర్.ఎమ్.ఎస్) పేరిట ప్రవేశపెట్టిన స్కీం గురించి పునరాలోచన చేయాలి. కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలి. భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలి. రైలు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో స్వతంత్ర విచారణ జరిపించాలి. రైల్వేలో సాంక్షనై ఖాళీగా ఉన్న 3,15,780 పోస్టులను భర్తీ చేయాలి. రైల్వే బడ్జెట్‌లో కోతలు పెట్టకూడదు.

'భద్రత'కు భరోసా ఏదీ?

ప్రారంభించిన రైలునే ప్రధాని మోడీ అట్టహాసంగా మళ్ళీ ప్రారంభించే బదులు సామాన్యులు ప్రయాణించే రైళ్ల బాగోగులు పట్టించుకోవాలి. కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణే అన్నింటికీ పరిష్కారం అనే మానసిక స్థితి నుండి బయటపడి వాస్తవాలను గమనించి ప్రజల భద్రతకు ఏం చేయాలో తెలుసుకుని ఇప్పటికైనా పూనుకోవాలి. బాధితులకు ఓదార్పునివ్వాలి. ప్రతి వందేభారత్ రైలు కోసం రైల్వే రూ.115 కోట్లు పైగా వెచ్చిస్తున్నది. 2027 తర్వాత ప్రారంభమయ్యే బుల్లెట్ ట్రైన్ వంటి అసాధారణ రేట్లుండే రైళ్ళతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఒరిగేదేముంటుంది? గతంలో రైల్వే అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించేవారు. ఇప్పుడు ఆ పద్ధతీ నిర్వీర్యమైపోయింది. వీటన్నింటి ఫలితంగా ప్రజల భద్రత మరింత ప్రమాదంలో పడింది.

2011-12లో అభివృద్ధి చేసిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ 'కవచ్'ను నెలకొల్పకపోవడం, సిగ్నలింగ్ టెలీ కమ్యూనికేషన్ కింద కేటాయించిన బడ్జెట్ లోంచి...అత్యధికంగా ట్రాఫిక్ ఉన్న రైల్వే మార్గంలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, సెంట్రలైజ్డ్ ట్రాఫిక్ కంట్రోల్ తదితరాలకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయకపోవడం, రైల్వే లైన్లు-సిగ్నల్ వ్యవస్థ-ట్రాకుల ఆధునీకరణ చేపట్టకపోవడం శోచనీయం.

ఖాళీ పోస్టుల భర్తీ

రైల్వేలలో కనీస అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రయాణికుల భద్రత ఎలా సాధ్యం? సాధారణ ప్రయాణికుడిని విస్మరిస్తూ ఆదాయాన్ని గడిస్తున్న రైల్వే శాఖలో ఖాళీగా వున్న 3.11 లక్షల గ్రూప్ సి పోస్టులు, గెజిటెడ్ క్యాడర్‌కి సంబంధించి శాంక్షన్ అయిన 3,018 పోస్టులు భర్తీకి నోచుకోలేదు. దీంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో మిగిలిన ఉద్యోగులపై విపరీతమైన పని భారం పడుతున్నది. ఈ కారణంగా అనేక మంది మహిళా లోకో పైలట్లు, ఇతర సిబ్బంది రోజుకు 12 గంటలకు మించి సెలవు/విశ్రాంతి లేకుండా నిద్ర లేమితో, బిజీ షెడ్యూళ్లతో పని చేయాల్సి వస్తోంది. రైల్వేలో పని చేస్తున్న సుమారు 8 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులు కనీస వేతనాలు, సురక్షిత పని పరిస్థితులు, చట్టబద్ధ హక్కులను కోల్పోయారు. ప్రశ్నిస్తే సస్పెన్షన్లు, బదిలీలు, శిక్షలు వంటి సమస్యల మధ్య రైల్వే సిబ్బంది పని చేస్తున్నారు.

దిద్దుబాటు చర్యలు

ప్రభుత్వం చేస్తున్న వాదనలు తన స్వంత ఆడిటర్ 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' (కాగ్) నివేదికలో చెప్పిన దానికి విరుద్ధంగా ఉన్నాయి. ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు తగ్గిందనీ, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా వినియోగించడం లేదని కాగ్ పేర్కొన్నది. 2017-2021 మధ్య జరిగిన రైల్వే ప్రమాదాలపై కాగ్ విశ్లేషణ ప్రకారం ఈ కాలంలో మొత్తం 2017 ప్రమాదాలు జరిగాయి. అందులో పట్టాలు తప్పిన ప్రమాదాలు 1392 (69 శాతం). అంటే పట్టాలు తప్పి ఢీకొనటం వంటి రైల్వే ప్రమాదాలే అధికంగా ఉండటం గమనార్హం. అయితే ఈ ప్రమాదాలకు కారణం 'మానవ తప్పిదం' అని నిందించటం ఒక ధోరణిగా మారింది. నిజానికి ఈ విధమైన ప్రభుత్వ వాదనలు తప్పని కాగ్ నివేదిక నిరూపిస్తున్నది. ట్రాక్‌ల నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, వ్యయం, పోస్టుల ఖాళీలపై కేంద్రానిది తీవ్ర నిర్లక్ష్యమని కాగ్ 2022 సెప్టెంబర్ నివేదికలో అక్షింతలు వేసినా, రైల్వే భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా, లోపాలు ప్రస్తావించినా ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదు.

ట్రాక్ నిర్వహణ లోపాలు

2017-18లో ప్రవేశపెట్టిన రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ (ఆర్.ఆర్.ఎస్.కె) రైల్వే భద్రతా నిధి గురించి కాగ్ ఉటంకించింది. దీని ప్రకారం 1127 పట్టాలు తప్పగా 289 (26 శాతం) మాత్రమే పునరుద్ధరణ పనులకు నోచుకున్నాయి. ట్రాక్ పునరుద్ధరణ పనులకు 2018-19లో నిధుల కేటాయింపు రూ.9607.65 కోట్ల నుంచి 2019-20లో రూ.7417 కోట్లకు తగ్గింది. అత్యంత రద్దీగా ఉండే పశ్చిమ రైల్వే కోసం 2019-20లో మొత్తం వ్యయంలో ట్రాక్ పునరుద్ధరణ కోసం ఖర్చు చేసినది 3.01 శాతమే కావటం గమనార్హం. భద్రతకు సంబంధించిన పనులకు ఆర్థిక సాయం అందించటానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలన్న ఏకైక లక్ష్యం కూడా నెరవేరలేదు. పట్టాలు తప్పడానికి ప్రధాన కారణం ట్రాక్ నిర్వహణ లోపాలేనని వివరించింది. భారత రైల్వే లక్షలాది పోస్టుల ఖాళీలతో, నామ మాత్రపు అవుట్ సోర్సింగ్‌తో కార్యకలాపాలను నిర్వహించిందని కాగ్ వెల్లడించింది.

ట్రాక్‌ల సమర్థవంతమైన నిర్వహణ, సిగ్నలింగ్ వ్యవస్థ...మొదలైన వాటితో పాటు తగిన సంఖ్యలో నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించడాన్ని నిర్లక్ష్యం చేశారు. అన్నింటికంటే ముఖ్యంగా రైల్వే వ్యవస్థ నిర్వహణ వివిధ విధుల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై ఆధారపడి వుంటుంది. ఇది కూడా నిర్లక్ష్యానికి గురైంది. భద్రతపై 2017లో సమర్పించిన టాస్క్‌ఫోర్స్ సిఫార్సులను అమలు చేయలేదు. పాత ట్రాక్‌ను యుద్ధ ప్రాతిపదికన మార్చాల్సి ఉంటుంది. కానీ ఆర్థిక వనరుల లేమి సాకుతో చేయకపోవడంతో బ్యాక్ లాగ్ పెరుగుతూనే ఉన్నది. అదే సాకుతో పాతబడిపోయిన సిగ్నల్ గేర్‌ను కూడా మార్చటం లేదు.

తక్షణం చేయాల్సినవి...

రైల్వే భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను పరిష్కరించాలి. వ్యవస్థాగత లోపాలను సరిదిద్దాలి. ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ (ఐ.ఆర్.ఎమ్.ఎస్) పేరిట ప్రవేశపెట్టిన స్కీం గురించి పునరాలోచన చేయాలి. కాగ్, పార్లమెంటరీ ప్యానెల్, నిపుణుల సిఫార్సులను అమలు పరచాలి. భద్రతకు విఘాతం కలిగించే విధానాలను విడనాడాలి. రైలు ప్రమాదాలపై సుప్రీంకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో స్వతంత్ర విచారణ జరిపించాలి. రైల్వేలో శాంక్షనై ఖాళీగా ఉన్న 3,15,780 పోస్టులను భర్తీ చేయాలి. రైల్వే బడ్జెట్‌లో కోతలు పెట్టకూడదు. అంతేగాక, చార్జీల పెంపు, స్లీపర్ కోచ్‌ల తగ్గింపు, రైళ్ళలో రద్దీ, జాప్యం, రాయితీల ఎత్తివేత, శానిటేషన్, పార్కింగ్ దోపిడీ తదితర సమస్యలను సైతం సత్వరం పరిష్కరించాలి.

/ వ్యాసకర్త కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సిసిజిజిఒఒ) జాతీయ చైర్మన్, సెల్ : 9182189533. /

నీటి సమస్యపై ఆప్ మంత్రి అతిషి నిరాహార దీక్ష

న్యూఢిల్లీ : ఢిల్లీలో తీవ్ర నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జలవనరుల శాఖ మంత్రి అతిషి మర్లెనా నిరాహార దీక్ష ప్రారంభించారు. దక్షిణ ఢిల్లీలోని భోగల్‌లోని సమరవంథాల్ లో చేపట్టిన ఈ దీక్షలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అతిషి మర్లెనా మాట్లాడుతూ ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ హర్యానా ప్రభుత్వం ఢిల్లీకి పూర్తి నీటి వాటాను విడుదల చేయలేదన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోడికి లేఖ పంపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి సందేశాన్ని సునీత కేజ్రీవాల్ చదివి వినిపించారు. అందులో అతిషి 'దీక్ష' విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తీవ్రమైన వేడిగాలులతో ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని టీవీల్లో చూసి తాను చాలా బాధపడ్డానని ముఖ్యమంత్రి అన్నారు. "దాహంతో ఉన్నవారికి నీరు అందించడం మన సంస్కృతి. ఢిల్లీకి పొరుగు రాష్ట్రాల నుండి నీరు వస్తుంది. ఇంత తీవ్రమైన వేడిలో పొరుగు రాష్ట్రాల మద్దతు మేము ఆశించాము. కానీ, హర్యానా ఢిల్లీ నీటి వాటాను తగ్గించింది"ని అన్నారు.

ఎల్గార్ పరిషద్ కేసులో మహేష్ రౌత్‌కు బెయిల్

న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషద్ కేసులో సామాజిక కార్యకర్త మహేష్ రౌత్‌కు రెండు వారాల పాటు తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం మంజూరు చేసింది. అమ్మమ్మ అంతిమ సంస్కారాలు, ఇతరత్రా కార్యక్రమాలకు హాజరయ్యేందుకు గాను ఈ బెయిల్ ఇచ్చింది. జూన్ 26 నుండి ఈ బెయిల్ అమల్లోకి వస్తుంది, జూలై 10న రౌత్ తిరిగి లొంగిపోవాల్సి వుంటుందని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. జూన్ 29-30, జూలై 5-6 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వీలుగా తాత్కాలిక బెయిల్‌ను ఇవ్వాలని కోరుతూ రౌత్ దరఖాస్తు పెట్టుకున్నారు. ఆ పిటిషన్‌ను విచారించిన బెంచ్ పై ఆదేశాలు జారీ చేసింది. 'వాస్తవాలు, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, ఈ వ్యక్తి ఇప్పటికే అనుభవించిన జైలు శిక్షను గమనంలోకి తీసుకుని, పైగా చేసిన అభ్యర్థన స్వభావాన్ని గుర్తిస్తూ పిటిషన్‌దారుడికి రెండు వారాల పాటు బెయిల్ మంజూరు చేయాలని నిర్ణయించాం' అని బెంచ్ పేర్కొంది. అవసరమైతే రౌత్ విడుదలకు విధించాల్సిన నిబంధనలు, షరతులను ట్రయల్ కోర్టును నిర్ణయించాల్సిందిగా కోరే స్వేచ్ఛ ప్రత్యేక కోర్టు, జాతీయ దర్యాప్తు సంస్థ వుంటుందని పేర్కొంది. రౌత్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ఇచ్చిన తీర్పు అమలుపై బాంబే హైకోర్టు ఇచ్చిన స్టేను గతేడాది సెప్టెంబరులో సుప్రీం కోర్టు పొడిగించింది. 2018 జూన్‌లో రౌత్ అరెస్టయ్యాడు. ప్రస్తుతం తలోజా జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో వున్నారు.

కవిత కస్టడీ పొడిగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన సిబిఐ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ ఎవెన్యూ కోర్టు మరోసారి పొడగించింది. జూలై 5 వరకు కస్టడీని పొడగిస్తూ స్పెషల్ జడ్జి ఉత్తర్వులు వెలువరించారు. గతంలో విధించిన కస్టడీ ముగియడంతో శుక్రవారం కవితను వర్చువల్ పద్ధతిలో కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడగించాలని సిబిఐ విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, జులై 5 వరకు కస్టడీ పొడగిస్తు ఉత్తర్వులు విడుదల చేశారు.

క్రిమినల్ చట్టాలపై స్టే విధించేలా తక్షణ జోక్యం

- వివిధ రంగాలకు చెందిన 3600 మంది ప్రముఖుల వినతి
- ఇండియా ఫోరం, ఎన్‌డిఎ మిత్రపక్షాలకు లేఖ



తుషార్ గాంధీ, రచయిత | తానికా సర్కార్ చరిత్రకారిణి | హెన్రీ టిఫాగ్నే మానవ హక్కుల కార్యకర్త | తీస్తా సెతల్వాడ్ సామాజిక కార్యకర్త | కవిత శ్రీవాస్తవ నానో టెక్నాలజీ శాస్త్రవేత్త | షబ్నమ్ హష్మీ రచయిత

న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకురాబోతున్న నూతన క్రిమినల్ చట్టాల విషయంలో దేశవ్యాప్తంగా పౌర సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కొత్త క్రిమినల్ చట్టాలు వచ్చే నెల 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి రాబోతున్న విషయం విదితమే. అయితే, ఈ చట్టాలను నిలిపివేసేలా తక్షణ జోక్యం చేసుకోవాలని ఇండియా బ్లాక్ నాయకులు, బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ మిత్రపక్షాలను పౌర సమాజ ప్రముఖులు కోరారు. ఈ మేరకు 3600 మందికి పైగా తమ సంతకాలతో కూడిన లేఖలను పంపారు. వీరిలో తుషార్ గాంధీ, తానికా సర్కార్, హెన్రీ టిఫాగ్నే, మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ వొంబత్కెరే, తీస్తా సెతల్వాడ్, కవితా శ్రీవాస్తవ, షబ్నమ్ హష్మీతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్ఎల్డీ జాతీయ ప్రెసిడెంట్ జయంత్ చౌదరి, ఇండియా ఫోరంలోని అన్ని భాగస్వామ్య పక్షాలకు వీరు తమ ఆందోళనలను వెలిబుచ్చారు.

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, తమిళనాడు సిఎం, డిఎంకె అధినేత స్టాలిన్, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) అధినేత హేమంత్ సోరెన్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) చీఫ్ శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) నాయకుడు అఖిలేశ్ యాదవ్, శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాక్రే సహా పలు ఇండియా ఫోరం, ఎన్‌డిఎలోని పక్షాల అధినేతలకు పౌర సమాజ ప్రముఖులు తమ పిటిషన్‌ను పంపారు. జులై 1 నుంచి అమల్లోకి రానున్న 'ప్రజావ్యతిరేక' కొత్త క్రిమినల్ చట్టాలను నిలిపివేసేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని వారు అందులో కోరారు.

జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ, న్యాయ నిపుణుల సంప్రదింపులు, పార్లమెంట్‌లో ప్రతిపాదిత సంస్కరణలపై అర్థవంతమైన చర్చ జరగాలని అభ్యర్థించారు. 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత - 2023, భారతీయ న్యాయ సంహిత - 2023, భారతీయ సాక్ష్య అధినియం - 2023' అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాల రూపంలో దేశంపై తీవ్రమైన ముప్పు పొంచివున్నదని పేర్కొన్నారు. చర్చ లేకుండానే 2023 డిసెంబర్ 20న పార్లమెంట్‌లో హడావిడిగా వీటిని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ చట్టాలను జులై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు ఇప్పటికే 'మెల్లగా' ప్రకటించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన ఆందోళన ఏమిటంటే, అప్పటి చట్టాల్లో చేసిన సవరణలు చాలావరకు క్రూరమైన స్వభావం కలిగి ఉన్నాయన్నారు. ముఖ్యంగా, ప్రభుత్వం కొత్త చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి ఎంచుకుంటే.. ఈ కొత్త క్రిమినల్ చట్టాలు మన ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేయటానికి, భారతీయ ఫాసిస్ట్ రాజ్యంగా మార్చటానికి ప్రభుత్వానికి తగిన శక్తినిస్తాయని తెలిపారు. ప్రతిపాదిత కొత్త చట్టాలు చట్టాన్ని గౌరవించే ప్రజాస్వామ్య ప్రత్యర్థులు, అసమ్మతివాదులు, కార్యకర్తలను నాటకీయంగా అరెస్టు చేయటం, నిర్బంధించటం, ప్రాసిక్యూషన్, జైలు శిక్షను నాటకీయంగా పెంచటానికి ప్రభుత్వానికి అనుమతినిస్తుందని పౌర సమాజ ప్రముఖులు పేర్కొన్నారు.

నీట్ కౌన్సెలింగ్ వాయిదాకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ : నీట్ పరీక్ష వివాదాల సుడిగుండంలో చిక్కుకున్న నేపథ్యంలో జులై 6 నుండి ప్రారంభం కావాల్సిన కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేయడానికి సుప్రీం కోర్టు శుక్రవారం తిరస్కరించింది. నీట్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు రావడంతో మొత్తంగా పరీక్షను రద్దు చేయాలని కోరుతున్న పిటిషన్‌పై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ), కేంద్రానికి, ఇతరులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. ఈ వివాదంపై పెండింగ్‌లో వున్న ఇతర పిటిషన్లతో కలిపి దీనిపై కూడా జులై 8న విచారణకు నిర్ణయించింది. 8న సుప్రీం కోర్టు ఈ పిటిషన్లన్నింటినీ విచారిస్తున్నందున, రెండు రోజుల పాటు కౌన్సెలింగ్‌కు విరామం ఇవ్వాలని పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టును కోరారు. మొత్తంగా కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని మేం కోరడం లేదు. కేవలం రెండు రోజులు వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నాం. ప్రధాన అంశంపై 8న విచారణ జరుగుతున్నందునే ఈ అభ్యర్థన చేశామని న్యాయవాది వివరించారు. దానిపై బెంచ్ జోక్యం చేసుకుంటూ కౌన్సెలింగ్ అంటే తెరిచి, మూసివేసేది కాదు, ఇదొక సుదీర్ఘ క్రమం. ఆ క్రమం 6న ప్రారంభమవుతోందని పేర్కొంది. అయినా కౌన్సెలింగ్‌ను ఆపేది లేదని బెంచ్ స్పష్టం చేసింది. దీనిపై రెండు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని ఎన్‌టిఎ, కేంద్రం తరపు న్యాయవాదులను కోరారు. ఎన్‌టిఎకు నిర్దిష్టంగా కొన్ని ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ విడిగా దాఖలైన మరో పిటిషన్‌పై కూడా బెంచ్ విచారించింది. దీనిపైనా జులై 8న విచారణకు నిర్దేశించింది.

హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మృతి

న్యూఢిల్లీ : ఈ ఏడాది హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మరణించినట్లు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వారంతా సహజ కారణాలతోనే మరణించారని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ఏడాది ఇప్పటివరకు హజ్ యాత్ర కోసం 1,75,000 మంది భారతీయులు సౌదీ అరేబియా వెళ్లారని, వారి క్షేమం కోసం చర్యలు చేపడతామని పేర్కొంది. హజ్ యాత్రలో సుమారు 1,081 మంది మరణించినట్లు పది దేశాలు నివేదించాయి. ఈ గణాంకాలు అధికారిక ప్రకటనలు లేదా ఆయా దేశాల దౌత్యవేత్తలు సమాచారమిచ్చినట్లు దౌత్యవేత్త పేర్కొన్నారు.

సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం

- రష్యా, వియత్నాం సంయుక్త ప్రకటన

హనోయ్, మాస్కో : సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నట్లు వియత్నాం, రష్యాలు గురువారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. వియత్నాంలో అధికారిక పర్యటన జరుపుతున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, వియత్నాం అధ్యక్షుడు టొ లామ్‌తో చర్చలు జరిపిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. విద్య, న్యాయం సహా పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే ఒప్పందాలపై కూడా ఇరువురు నేతలు సంతకాలు చేశారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను పెంచాలని, ఉన్నత స్థాయిలో పరస్పర మార్పిడులను పటిష్టపరుచుకోవాలని నిర్ణయించారు. సాంప్రదాయబద్ధంగా రష్యా, వియత్నాం మధ్య నెలకొన్న సంబంధాలను మరింత పటిష్టపరుచుకోవాల్సి వుందని, అందుకు రష్యా అధిక ప్రాముఖ్యతను ఇస్తుందని పుతిన్ పేర్కొన్నారు.

సమానత్వం, పరస్పర గౌరవం, అభివృద్ధిని కొనసాగించడం అన్న సూత్రాల ప్రాతిపదికన ఇరు దేశాల మధ్య సంబంధాలు కొనసాగుతాయని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వున్నా ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే రష్యా లక్ష్యమని వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ చెప్పారు.



హనోయ్‌లోని హోచిమిన్ స్మారక మందిరంలో కరచాలనం చేస్తున్న వ్లాదిమిర్ పుతిన్, టొ లామ్

ఈపురుపాలెంలో అమానుషం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని మీడియాలో ప్రచారం జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగింది. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని వెంటనే హోం మంత్రి అనితను ఆదేశించారు. పోలీసు ఉన్నతాధికారులతోనూ చర్చించి ఈ ఘటనను సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. యువతి మృతదేహాన్ని జిల్లా ఎస్‌పి, ఇతర పోలీసు అధికారులు పరిశీలించారు. ఐదు ప్రత్యేక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు.

యువతి మృతదేహాన్ని పరిశీలించిన హోం మంత్రి

యువతిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను 48 గంటల్లో పట్టుకుంటామని హోం మంత్రి అనిత చెప్పారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్‌పి వకుల్ జిందాల్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యతో కలిసి మంత్రి ఘటనా స్థలాన్ని ఆమె పరిశీలించారు. హత్యకు గురైన యువతి మృతదేహాన్ని పరిశీలించి బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అత్యాచారమా? సామూహిక అత్యాచారమా? అనేది దర్యాప్తులో తేలనుందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా హోంమంత్రి చెప్పారు. మంత్రి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్‌డిఒలు తదితరులు ఉన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెక్కు రూపంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అందజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దు : డిజిపికి సిఎం ఆదేశం

ఈపూరుపాలెం ఘటనలో దోషులకు కఠిన శిక్షపడేలా పోలీసులు వ్యవహరించాలని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశించారు. డిజిపిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల గురించి డిజిపితో సిఎం చర్చించారు. ఈపూరుపాలెం ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలో పోలీస్ యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయాలని, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

కఠిన చర్యలు తీసుకోండి : ఐద్వా

యువతిపై అత్యాచారం, హత్య ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఐద్వా డిమాండ్ చేసింది. తక్షణం దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరింది. ఈ మేరకు ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మద్యం, గంజాయి, డ్రగ్స్‌పై నియంత్రణ లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

కొలువుదీరిన కొత్త సభ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు వారి వినతులనూ లోకేష్‌కు అందించారు. తొలిరోజు కావడంతో అసెంబ్లీ కార్ల పార్కింగు నిండిపోయింది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మందడంలో రైతులు అడ్డుకుంటారనే సమాచారంతో సీడ్ యాక్సెస్‌రోడ్డు నుండి వెలగపూడి మీదుగా అసెంబ్లీ వెనుక రోడ్డు నుండి తీసుకొచ్చారు. పోలీసు అధికారుల సూచన, పార్టీ నాయకుల కోరిక మేరకు ఆయన్ను అటువైపుగా వచ్చేందుకు అనుమతించామని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లాబీలో తెలిపారు. తొలిరోజు కావడంతో జగన్ వాహనాన్ని అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించారు. అసెంబ్లీలో పార్టీలకు తాత్కాలికంగా కార్యాలయాలు కేటాయించారు. గతంలో టిడిపి శాసనసభాపక్ష కార్యాలయానికి ఎదురుగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి కేటాయించిన ఛాంబర్‌ను ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కేటాయించారు. టిడిపి కార్యాలయాన్ని జనసేనకు కేటాయించారు. అన్ని పార్టీలకూ ఒకటి రెండు రోజుల్లో కార్యాలయాలు కేటాయించనున్నారు.

కేజ్రీవాల్ విడుదలకు ఇడి అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

తీర్పును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టులో సవాల్ చేసింది. ఇడి తరపు న్యాయవాది ఎఎస్‌జి ఎస్‌వి రాజు వాదించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరారు. కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మనుసంఘ్వీ మాట్లాడుతూ కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేయడం, బెయిల్ రద్దుతో సమానమని అభివర్ణించారు. ఇరువైపుల వాదలను విన్న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్‌పై మంగళవారం తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. అప్పటి వరకు సిఎం కేజ్రీవాల్‌ను తీహార్ జైలులోనే ఉండాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ సతీశ్ కుమార్ జైన్ శుక్రవారం తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. కాగా ఇడి తీరుపై కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బెయిల్ ఆర్డర్ అప్‌లోడ్ కాకముందే హైకోర్టుకు ఎలా వెళ్తారు..? అని ప్రశ్నించారు. సిఎం స్థాయిలో ఉన్న తన భర్తను ప్రభుత్వం, కేంద్ర సంస్థలు వాంటెడ్ టెర్రరిస్టులా చూస్తున్నాయని, హైకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామని ఆమె అన్నారు.

తృణమూల్ ఎమ్మెల్యేకు సిబిఐ నోటీసులు

కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎమ్మెల్యే తపస్ సాహాకు సిబిఐ శుక్రవారం సమన్లు జారీ చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో చేపట్టిన నియామకాల్లో జరిగిన అక్రమాలకు సంబంధించి విచారణకు హాజరుకావాలని ఆదేశించినట్లు ఓ అధికారి తెలిపారు. రిక్రూట్‌మెంట్ స్కామ్ కేసులో తెహట్టా ఎమ్మెల్యే తపస్ సాహాకు నోటీసులు జారీ చేశామని అన్నారు. సిబిఐ ఎదుట విచారణకు హాజరుకానున్నట్లు తపస్ సాహా పేర్కొన్నారు.

యోగాను ఆకాశానికెత్తిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మోయకుండా వర్తమానంలో ప్రజలు సంతోషంగా జీవించేందుకు ఈ యోగా ఉపకరిస్తుందని ప్రధాని ఉద్బోధించారు. మానవాళి సంక్షేమం, సంతోషం తమ చుట్టూ వున్నవారి సంతోషంతో, సంక్షేమంతో ముడిపడి వుంటుందని, ప్రపంచవ్యాప్తంగా యోగా చేసేవారి సంఖ్య పెరుగుతూ వస్తోందని యోగా గొప్పతనం గురించి ఉపన్యాసమిచ్చారు. యోగా గురువుగా పేరొందిన రాందేవ్ బాబా హరిద్వార్‌లో ఔషధ ఫ్యాక్టరీ పెట్టి ఆ ఉత్పత్తులను అమ్ముకోడానికి దీనిని ఒక సాధనంగా ఎలా వాడుకున్నదీ, ఎన్ని అక్రమాలకు పాల్పడినదీ పాఠకులకు విదితమే.. యోగాను వ్యాపారీకరించేందుకు రాందేవ్‌లాంటి వారు ప్రయత్నిస్తే, ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలు దీనిని ఒక ముసుగుగా చేసుకుని మత పరమైన సమీకరణకు యత్నిస్తోందని కొందరు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడం, పెద్దయెత్తున బహిరంగ ప్రచారం చేయడం ఆరెస్సెస్ ప్రాజెక్టులో భాగమేనన్న విమర్శలూ వినిపిస్తున్నాయి.






మీకోసం

తులసి ఆకులను మెత్తగా నూరి ముఖానికి రాసుకుంటే మచ్చలు పోయి, చర్మం కాంతివంతంగా మారుతుంది.

జీవన సౌరభం

ఫలితం రాని పనిని పదేపదే చేసేకంటే, పలు రకాలుగా మారుస్తూ చేస్తే ఫలితం ఉంటుంది.

మహారాజు




సింహగిరిని కేశవుడు పాలించేవాడు. ఒకరోజు వేగులు మహారాజును కలసి సిరిపల్లెలో రామయ్య అనే రైతు తన కొడుకుకు 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాడని చెప్పారు. రాజు, రామయ్యను కోటకు పిలిపించి కొడుకుకు పేరు పెట్టిన విషయం గురించి అడిగాడు. అప్పుడు రామయ్య 'అవును మహారాజా! నా కొడుకుకు 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాను' అన్నాడు.

'దేశానికి రాజు ఒక్కడే మహారాజు కదా? నీ కొడుకుకు 'మహారాజు' అనే పేరు పెట్టడడంలో నీ ఉద్దేశం ఏమిటి' అన్నాడు రాజు.

'మహారాజా! ప్రతి ఒక్కరూ నన్ను 'ఏరా! రామయ్యా, ఓరి! రామిగా' అని పిలుస్తున్నారు. నాకు చాలా బాధగా ఉంటుంది. నా కొడుకును అలా ఎవరూ పిలవకూడదనే 'మహారాజు' అని పేరు పెట్టుకున్నాను.. అప్పుడు అరే, ఒరే, అని ఎవ్వరూ అనలేరు. ఒక వేళ అంటే, 'మీ పేరును కించపరుస్తున్నార'ని మీ వేగులు మీకు ఫిర్యాదు చేస్తారు. అప్పటి నుంచైనా మమ్మల్ని ఎవరూ కించపరచి పిలవరు' అని చెప్పాడు రామయ్య.

'సాటి మనిషిని పేరుతో పిలవడం గౌరవ సూచకం. బాగా స్నేహంగా ఉన్నవాళ్లు ఏరా! అని సంభాషించుకుంటారు కానీ దారిన పోయే ప్రతి దానయ్యా! ఒరే అనడంలో అర్థం లేదు. నీ తెలివిని మెచ్చుకుంటున్నాను. ఇక నుంచి రాజ్యంలో ఎవరూ మరొకరిని కించపరచేలా పిలుచుకోకూడదని దండోరా వేయిస్తాను. ఈ విషయాన్ని నా వరకు చేరవేసిన నీ తెలివికి ఇవిగో ఈ పది బంగారు నాణేలు' అని రామయ్యకు బహుకరించాడు మహారాజు.

- యు.విజయశేఖర రెడ్డి,
99597 36475.



జత చేయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న జంతువుల నీడలు కింద ఇచ్చాం. ఏ నీడ ఏ జంతువుకి సరిపోతుందో సరిగ్గా జత చేయండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ



- ఎల్.శాండిల్య,
6వ తరగతి,
భారతీయ విద్యా భవన్,
హైదరాబాద్.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మేమంతా మనుషులం...!

హింసను ప్రేరేపిస్తూ, మతం పేరుతో ఊళ్లకు ఊళ్లు నాశనం చేస్తున్నా చాలామంది మాట్లాడరు. సాటి వారే అన్న కనికరం లేకుండా తెగ నరుకుతున్నా, రక్తం ఏరులై పారుతున్నా పట్టించుకోరు. అయితే, ఇంతటి విద్వేషం వెదజల్లే, మతం పేరుతో జరిగే ఎన్నో హింసాత్మక ఘటనలకు కొండంత ఊపిరినిచ్చే మత సామరస్య ఘటనలకు మన దేశంలో కొదవలేదు. కులమతాలను నెత్తికెత్తుకుని కత్తులు కటార్లతో సాటి మనుషులపై దాడులు చేస్తున్న ముష్కరులు ఒకవైపు ఉంటే, ప్రమాదంలో ఉన్న వారు ఏ కులమైనా, మతమైనా ప్రాణాలకు తెగించి మరీ సాయం చేసే మనుషులు మరోవైపు తరచూ కనిపిస్తూనే ఉంటారు. ఇటీవల కేరళలో జరిగిన ఓ సంఘటన అందుకు ఓ ఉదాహరణ.

కేరళ, తిరూర్‌కి దగ్గర్లోని మలప్పురంలో వెట్టక్కొరుమాకం ఆలయం ఉంది. వారం రోజుల క్రితం అంటే ఈద్-ఉల్-జుహా ఉత్సవానికి సరిగ్గా మూడు రోజుల క్రితం, శుక్రవారం రాత్రి ఆలయంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఉవ్వెత్తున మంటలు చెలరేగాయి. ఆ సమయంలో పూజారి ఒక్కడే ఉన్నాడు. అకస్మాత్తుగా సంభవించిన ఈ ఘటనకు తారెత్తిపోయి ఒక్క పరుగున రోడ్డుమీదికి పరుగెత్తుకు వచ్చాడు. స్థానికుల సాయంతో మంటలు ఆర్పేందుకు ఎంతో కష్టపడ్డాడు. అయినా లాభం లేకపోయింది. అప్పుడే మహ్మద్ నౌఫాల్, రస్సెల్, మహ్మద్ బాసిల్ ఆ దారి గుండా వెళ్తున్నారు. ఉత్సవానికి బట్టలు కొనేందుకు వారంతా దగ్గర్లోని బజారుకు బయల్దేరారు. మార్గమధ్యంలో ఈ సంఘటన వాళ్ల కళ్లకు కనిపించింది. ఆ దృశ్యం, అశక్తుడిగా ఉన్న పూజారి, నిస్సహాయ స్థితిలో నుంచొన్న స్థానికులను చూసిన ఆ ముగ్గురు ముస్లిం యువకులు ఒక్కడుగు కూడా ముందుకు వేయలేకపోయారు.


క్రిష్ణ నారాయణన్

బైక్‌లని ఆపి ఆలయం దగ్గరకు పరుగెత్తారు. కానీ, లోనికి వెళ్లాలంటే ఏదో సంకోచం వెంటాడింది. అయినా ఆలోచించలేదు. పూజారి అనుమతి తీసుకుని లోనికి ప్రవేశించారు. ఒకరు ఆలయ శిఖరంపైకి ఎగబాకితే మిగిలిన ఇద్దరూ నీళ్ల బకెట్లను అందించారు. ఒకదాని తరువాత మరొకటి నీళ్ల బకెట్లు పైకి పంపుతూనే ఉన్నారు. నీళ్లన్నీ ఖాళీ అయితే పక్కింట్లోని నీళ్ల కొళాయి దగ్గరికి వెళ్లి మరీ తీసుకువచ్చారు. ఎంతో శ్రమించిన తరువాత మంటలు చల్లారాయి. పైకి ఎగబాకిన నౌఫల్ ఊపిరి పీల్చుకుని నిదానంగా కిందికి దిగాడు. ఈ మొత్తం సంఘటనలో ఎక్కడైనా కులం, మతం కనిపించిందా! ఆపదలో ఉన్న వ్యక్తులకు సాయపడిన మనుషులుగానే ఆ ఘటన అందరికీ గుర్తుండిపోతుంది. ఇక్కడ సాయం చేసినదీ, సాయం తీసుకున్నదీ యువకులే. ఒకే రక్తం ప్రవహిస్తున్న రెండు భిన్న మతాలకు చెందిన ఆ యువకులు ఆ సంఘటన గురించి ఇలా చెబుతున్నారు.

'సమయానికి ఆ యువకులు రాకపోతే చాలా ప్రమాదం జరిగేది. వారి తక్షణ స్పందన ప్రమాదం నుంచి మమ్మల్ని రక్షించింది. మంటలు పైకి ఎగబాకకుండా ఎంతో శ్రమించారు. ఆ సమయంలో ఎంతోమంది వాహనదార్లు ఈ సంఘటనను చూస్తూ ముందుకు వెళ్లిపోయారు. ఈ ముగ్గురు మాత్రం మేం సాయం చేయవచ్చా? అని అడిగారు' అని ఆలయ పూజారి క్రిష్ణ నారాయణన్ ఆ ముస్లిం యువకులు చేసిన సాయాన్ని కొనియాడారు.

'ఇటువైపుగా వస్తూ ఆలయంపై మంటలు చెలరేగడం చూశాం. బైక్‌లని ఆపి ఆలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నాం. అక్కడ పూజారి, ఓ నలుగురు వ్యక్తులు మంటలు ఆర్పేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. మేము కూడా సాయం చేయవచ్చా? అని పూజారిని అడిగాం. అతను ఏమాత్రం సంకోచించకుండా అంగీకరించారు' అని, నాటి సంఘటనను వివరించారు 23 ఏళ్ల మహ్మద్ నౌఫల్.


మహ్మద్ నౌఫాల్ | రస్సెల్ | మహ్మద్ బాసిల్

నౌఫల్, అతని మిత్రులు మొదట ఆలయం లోపలి నుంచి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించి, విఫలమయ్యారు. ఆ తరువాత ఆలయం శిఖరం పైనుంచి మంటలను అదుపుచేశారు. ఈ ప్రయత్నాలు జరుగుతుండగానే అక్కడికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆపేశారు.

'అవసరమైన సమయంలో సహాయం చేయాలన్న ఆలోచనతోనే మేము ఇక్కడికి వచ్చాం. కులం, మతం కంటే ముందు మేమంతా మనుషులం' అని ఆ యువకులు ముక్తకంఠంతో చెబుతున్నారు. మతసామరస్యానికి అద్దం పట్టే ఇటువంటి సంఘటనలు కేరళలో తరచూ కనిపిస్తూనే ఉంటాయి.



ఆప్రికాట్.. ఆరోగ్యానికి ఎంతో మేలు..

వర్షాకాలం దొరికే పండ్లలో ఆప్రికాట్ ఒకటి. తినడానికి చాలా రుచిగా ఉంటాయి. ఎండిన ఆప్రికాట్లు రుచైతే ఇంకా బాగుంటుంది. రుచికే కాదు, ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచివి. డ్రై ఆప్రికాట్లు ఆరోగ్యవంతంగా ఉంచడంలో, అనేక వ్యాధులను దూరం చేయడంలో సహాయపడతాయి. శరీరానికి సమృద్ధిగా పోషకాలు అందుతాయి. ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ పండు తినడం వల్ల ఏయే వ్యాధులను చెక్ పెట్టొచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

- ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపరచి, మలబద్ధకం సమస్యను నివారిస్తుంది.
- అదేవిధంగా ఈ పండ్లలో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది.
- ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు.
- ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- అలాగే ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక అనారోగ్య సమస్యల నుండి బయటపడేస్తాయి.
- వీటిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు.
- అదేవిధంగా శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి.
- అలాగే ఇందులోని యాంటీ ఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి.
- ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎ తో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడంలో సహాయపడతాయి.
- క్యాన్సర్ నివారిణిగా సహాయపడే కెరోటినాయిడ్స్, యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు ఆప్రికాట్లలో అధికంగా ఉన్నాయి.
- క్రమం తప్పకుండా ఆప్రికాట్లు తినడం ద్వారా క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చు.

హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్, కాశ్మీర్‌ల్లో

ఎన్నికల నిర్వహణకు ఇసి కసరత్తు

న్యూఢిల్లీ : హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్, జమ్మూ కాశ్మీర్‌ల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టింది. ఆయా రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలను మార్పులు, చేర్పులతో సవరించడం ద్వారా ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. హర్యానా (నవంబరు 3), మహారాష్ట్ర (నవంబరు 26), జార్ఖండ్ (జనవరి 5, 2025) రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి ముగుస్తుండడంతో ఇసి రంగంలోకి దిగింది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత కొత్త అసెంబ్లీని ఏర్పాటు చేసేందుకు జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఇసి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూ కాశ్మీర్ ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంతో పాల్గొన్నారు. అందువల్లే జులై 1 నాటికి నమోదు చేసుకున్న వారితో ఓటర్ల జాబితాను ఆధునీకరించాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఆ ప్రకటన పేర్కొంది. సెప్టెంబరు 30కల్లా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని గత డిసెంబరులో సుప్రీం కోర్టు ఇసిని ఆదేశించింది. కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర హోదా పునరుద్ధరించేందుకు ప్రణాళికలు చేపడుతున్నట్లు గురువారం ప్రధాని మోడీ ప్రకటించారు. ఇవి, 370వ అధికరణను రద్దు చేసిన తర్వాత జరుగుతున్న మొదటి అసెంబ్లీ ఎన్నికలు కానున్నాయి. ఆగస్టు 20న తుది ఓటర్ల జాబితాలను ప్రచురిస్తారు. ఓటర్ల జాబితా ఆధునీకరణకు ముందు చేపట్టే కార్యకలాపాలు అంటే పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం లేదా హేతుబద్ధం చేయడం వంటి చర్యలు జూన్ 25 నుండి ప్రారంభం కానున్నాయి.

ధర్మేంద్ర ప్రధాన్‌కు చేదు అనుభవం

- నల్లజెండాలతో విద్యార్థులు నిరసన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు చేదు అనుభవం ఎదురైంది. శుక్రవారం ఉదయం యోగా డే వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ యూనివర్సిటీకి వెళ్లారు. అయితే అక్కడ ఆయనకు నల్లజెండాలతో విద్యార్థులు నిరసన తెలిపారు. నీట్, యుజిసి నెట్ పరీక్షల్లో అక్రమాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను విద్యార్థులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. నల్లజెండాలు చేబూని అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పోలీసులు అప్పటికే బారికేడ్లను ఏర్పాటు చేయగా, వాటిని తోసుకుంటూ ముందుకు వచ్చే ప్రయత్నం చేశారు. ఈ నిరసనలతో మంత్రి యోగా డేలో పాల్గొనకుండానే వెనక్కి తిరిగారు. మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై నిరసనగా ధర్మేంద్ర ప్రధాన్ నివాసం బయట యూత్ కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది.

ప్రజలపై ఆర్థిక ఒత్తిడి

- ఇబ్బందుల్లో మూడింట ఒక వంతు మంది
- కాంతర్ రిపోర్ట్

న్యూఢిల్లీ : భారత్‌లోని దాదాపు మూడింట ఒక వంతు మంది తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం ఇప్పటికే భారీగా పెరిగిన ధరలని స్పష్టమవుతోంది. ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయి నుంచి కొంత తగ్గుముఖం పట్టినప్పటికీ వినియోగదారులు తమ ఖర్చులను నిర్వహించడం కష్టంగా మారిందని మార్కెట్ పరిశోధన సంస్థ కాంతర్ తన ఎఫ్ఎంసిజి పల్స్ రిపోర్ట్‌లో పేర్కొంది. "ద్రవ్యోల్బణం కొంత స్థాయికి తగ్గుముఖం పట్టి ఉండవచ్చు. కానీ దాని ప్రతిఫలం వినియోగదారునికి చేరలేదు. రెండేళ్ల క్రితం నాటితో పోల్చితే మార్చి 2024తో ముగిసిన తొలి త్రైమాసికం(క్యూ1)లో సగటు వినియోగదారుడి వ్యయం 18 శాతం పెరిగింది. మూడు నెలలకు గాను ఒక సాధారణ భారతీయ కుటుంబ ఖర్చు రూ.49,418కు పెరిగింది. గ్రామీణ ప్రాంతంలోనూ రూ.41,215గా నమోదయ్యింది. గ్రామీణ కుటుంబాలతో పోల్చితే పట్టణ ప్రాంతం వారు ఆరు రెట్లు ఎక్కువ వ్యయం చేస్తారు. తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు మూడు మాసాల్లో కేవలం రూ.38,000 ఖర్చు చేస్తాయి. ఇది గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చుల కంటే 0.9 రెట్లు ఎక్కువ." అని కాంతర్ తన రిపోర్ట్‌లో పేర్కొంది.

సంపన్న ఎంపీలు

- **సగటు పట్టణ గృహాల కంటే 27 రెట్లు ధనవంతులు**
- **75 శాతం కంటే ఎక్కువ మంది ఎంపీల ఆస్తులు రూ. 3 కోట్ల పైనే**

న్యూఢిల్లీ : దేశంలో ఇటీవల ముగిసిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో పలు పార్టీల నుంచి గెలుపొందిన ఎంపీలు, పోటీలో ఉన్న అభ్యర్థులూ ధనవంతులే ఉన్నారు. వివిధ పార్టీల నుంచి విజయంసాధించిన ఎంపీలు.. సగటు పట్టణ గృహాల కంటే 27 రెట్లు సంపన్నులుగా ఉన్నారు. దేశంలోని అగ్రశ్రేణి 10 శాతం పట్టణ కుటుంబాలకు సమానమైన ఆస్తులతో పలు పార్టీలలో ధనవంతులు ఉన్నారు. అలాగే, 75 శాతం కంటే ఎక్కువ మంది ఎంపీల సగటు ఆస్తులు రూ. 3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువే కావటం గమనార్హం.

అభ్యర్థుల ఎన్నికల అఫిడవిట్లలో సమర్పించిన సమాచారం ప్రకారం.. 2024 ఎన్నికలలో గెలిచిన అభ్యర్థుల మధ్యస్థ ఆస్తి విలువ రూ.7.4 కోట్లుగా ఉన్నది. దాదాపు 92 శాతం మంది విజేతలు రూ. 1 కోటి లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. అయితే వారిలో 75 శాతం మంది రూ.3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. 2024లో రన్నరప్ అభ్యర్థుల మధ్యస్థ ఆస్తి విలువ రూ.6.25 కోట్లు. వీరిలో దాదాపు 88 శాతం మంది రూ. 1 కోటి లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. 68 శాతం మంది రూ.3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులు కలిగి ఉండటం గమనార్హం. 2019లో అభ్యర్థుల ఆస్థి విలువలు ఈ విధంగా ఉన్నాయి. గెలిచిన అభ్యర్థి మధ్యస్థ ఆస్తి రూ.4.8 కోట్లుగా ఉన్నది. దాదాపు 95 శాతం మంది విజేతలు రూ. 1 కోటి లేదా అంతకంటే ఎక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. వారిలో 88 శాతం మంది ఆస్తుల విలువ రూ. 3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువగా ఉండటం గమనార్హం.

2019 ఎన్నికలలో రన్నరప్‌గా నిలిచిన అభ్యర్థుల మధ్యస్థ ఆస్తి విలువ రూ.5.4 కోట్లు. వారిలో దాదాపు 85 శాతం మంది రూ. 1 కోటి లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. 63 శాతం మందికి రూ.3 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ విలువైన ఆస్తులు ఉన్నాయి. విజేతలు, రన్నరప్‌లుగా నిలిచిన అభ్యర్థులు రూ. 1 కోటి కంటే ఎక్కువ విలువైన ఆస్తులను కలిగి ఉండటానికి పార్టీలు ధనవంతులైన అభ్యర్థులను మాత్రమే నిలబెట్టటం కారణం. 2024లో టాప్ 27 పార్టీల అభ్యర్థుల మధ్యస్థ ఆస్తులు కనీసం రూ. 1 కోటిగా ఉన్నది. రెండు ప్రధాన జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ విలువలు వరుసగా రూ.7.6 కోట్లు, రూ.5.4 కోట్లుగా ఉన్నది.

ఆలిండియా డెట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సర్వే- 2019 అంచనా ప్రకారం.. పట్టణ కుటుంబాల్లోని ఆస్తుల సగటు విలువ రూ.27.1 లక్షలు. గ్రామీణ కుటుంబానికి సంబంధించిన గణాంకాలు రూ.15.9 లక్షలుగా ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే.. 2024లో గెలిచిన అభ్యర్థి సగటు ఆస్తులు సగటు పట్టణ కుటుంబ ఆస్తి కంటే 27 రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రన్నరప్ అభ్యర్థి విషయంలో 23.1 రెట్లు ఎక్కువగా ఉన్నది. పట్టణ ప్రాంతాల్లోని సంపన్న 10 శాతం కుటుంబాల సగటు ఆస్తి రూ.1.5 కోట్లు. ఇక పార్టీల వారీగా చూస్తే.. బహుజన్ సమాజ్ పార్టీ (రూ. 47 లక్షలు), పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (రూ.87 లక్షలు), సిపిఎం (రూ.1 కోటి) అత్యల్ప సగటు ఆస్తులు కలిగిన అభ్యర్థులను నిలబెట్టాయి. వారిలో సిపిఎం నుంచి మాత్రమే గెలిచిన అభ్యర్థులు నలుగురు ఉన్నారు.

గెలిస్తే సెమీస్ బెర్త్

నేడు బంగ్లాదేశ్‌తో టీమిండియా కీలకపోరు
రాత్రి 8.00గం॥లకు



ఆంటిగ్వా: టి20 ప్రపంచకప్‌లో భారతజట్టు సెమీస్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ఈ టోర్నీలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న టీమిండియా.. బంగ్లాదేశ్‌తో శనివారం జరిగే సూపర్-8 మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ బెర్త్ ఖాయం కానుంది. సూపర్-8లో భాగంగా తొలి లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై 47పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన టీమిండియా.. అదే ఉత్సాహంతో ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే మూడో లీగ్(ఆస్ట్రేలియా)తో సంబంధం లేకుండా సెమీస్ బెర్త్ ఖాయం చేసుకోనుంది. బార్బడోస్ వేదికగా జరిగిన తొలి సూపర్-8 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా బ్యాటింగ్‌తో రాణించారు. అనంతరం బుమ్రా, అర్ష్‌దీప్‌సింగ్ చెలరేగడంతో ఆఫ్ఘనిస్తాన్‌ను 134 పరుగులకే పరిమితం చేసింది.

జట్లు (అంచనా)

ఇండియా: రోహిత్(కెప్టెన్), కోహ్లి, సూర్యకుమార్, పంత్(వికెట్ కీపర్), దూబే, అక్షర్, జడేజా, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్, బుమ్రా, కుల్దీప్.

బంగ్లాదేశ్: శాంటో(కెప్టెన్), తంజిద్, లింటన్ దాస్(వికెట్ కీపర్), రిషాద్ హొస్సైన్, తౌహిద్ హృదయ్, షకీబ్, మహ్మదుల్లా, మెహిదీ హసన్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్.

టి20 ప్రపంచకప్ సూపర్-8లో నేడు..
అమెరికా × వెస్టిండీస్
వేదిక: బార్బొడాస్; ఉ.6.00గం॥లకు

కమిన్స్ హ్యాట్రిక్

బంగ్లాదేశ్‌పై 28పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



ఆంటిగ్వా: టి20 ప్రపంచ కప్ సూపర్-8లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. నార్త్‌సౌండ్‌లోని సర్ వివిఎన్ రిచర్డ్స్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి సూపర్-8 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను 140 పరుగులకే కట్టడి చేసింది. ప్యాట్ కమ్మిన్స్ హ్యాట్రిక్ వికెట్లకు తోడు లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా రెండు వికెట్లు పడగొట్టాడు. బంగ్లా బ్యాటర్లలో నజ్ముల్ హుసేన్ షాంటో 41, తౌహిద్ హృదయ్ 40 పరుగులు చేశారు. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. వర్షం వల్ల ఆట నిలిచిపోయే సమయానికి 11.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 100పరుగులు చేసింది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభం కాలేదు. దీంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిపై ఆస్ట్రేలియా 72 పరుగులు చేస్తే సరిపోతుంది. దీంతో ఆస్ట్రేలియా 28 పరుగుల తేడాతో విజయం సాధించినట్లు అంపైర్లు ప్రకటించారు. ఓపెనర్ డేవిడ్ వార్నర్(53నాటౌట్) అర్ధసెంచరీతో మెరిసాడు. ట్రావిస్ హెడ్ 31 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పాట్ కమిన్స్‌కు లభించింది.

టి20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ చేసిన బౌలర్లు..

- బ్రెట్ లీ(ఆస్ట్రేలియా) బంగ్లాదేశ్‌పై, కేప్‌టౌన్-2007
- కర్టీస్ ఛాఫర్(ఐర్లాండ్) నెదర్లాండ్స్‌పై, అబుదాబి-2021
- హసరంగ(శ్రీలంక) దక్షిణాఫ్రికాపై, షార్జా 2021
- కగిసో రబడా(దక్షిణాఫ్రికా) ఇంగ్లండ్‌పై, షార్జా 2021
- కార్తీక్ మయప్పన్(యుఎఇ) శ్రీలంకపై, గీలాంఢ్-2022
- జోషూ లిట్టిల్(ఐర్లాండ్) న్యూజిలాండ్‌పై, ఆడిలైడ్-2022
- పాట్ కమిన్స్(ఆస్ట్రేలియా) బంగ్లాదేశ్‌పై, ఆంటిగ్వా-2024

ఉత్కంఠపోరులో దక్షిణాఫ్రికా గెలుపు

సెయింట్‌లూసియా వేదికగా జరిగిన మరో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు ఏడు పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసి సెమీస్‌కు చేరువైంది. 164పరుగుల ఛేదనలో భాగంగా ఇంగ్లండ్ జట్టు 18బంతుల్లో 25పరుగులకు చేరువైన దశలో రబడా, జాన్సన్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వీరు 12బంతుల్లో 11పరుగులే ఇచ్చి కట్టడి చేశారు. దీంతో ఇంగ్లండ్ చివరి 6బంతుల్లో 14పరుగులు చేయాల్సి వచ్చింది. నోకియా వేసిన ఆ ఓవర్లో తొలి బంతికే భీకరఫామ్‌లో ఉన్న బ్రూక్(53)ను ఔట్ చేశాడు. మిగిలిన 5బంతుల్లో ఇంగ్లండ్ జట్టు 6పరుగులే చేయడంతో నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి ఆ జట్టు 156పరుగులే చేయగల్గింది. అంతకు ముందు దక్షిణాఫ్రికా ఓపెనర్లు డికాక్(65; 38బంతుల్లో 4ఫోర్లు, 4సిక్సర్లు), హెండ్రిక్స్(19), తొలివికెట్‌కు 86పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్(43) రాణించడంతో దక్షిణాఫ్రికా జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఇంగ్లండ్ బౌలర్ ఆర్చర్‌కు మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డికాక్‌కు లభించింది.

శ్రేయాస్ సింగ్ జాక్‌పాట్

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ జట్టులో చోటు



ముంబయి: భారత స్టార్ షూటర్ శ్రేయాస్ సింగ్‌కు ఊరట లభించింది. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎన్ఆర్ఎఐ) తొలుత ప్రకటించిన జట్టులో శ్రేయాస్ సింగ్‌కు చోటు దక్కలేదు. కానీ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్(ఐఎస్ఎస్ఎఫ్)లో మహిళల పిస్టోల్ స్థానంలో మహిళల ట్రాప్ విభాగం నుంచి ఒకరిని ఎంపిక చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో శ్రేయాస్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆ బెర్త్‌కు శ్రేయాస్ సింగ్‌ను ఎంపిక చేస్తున్నట్లు ఎన్ఆర్ఎఐ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మను భాకర్ మహిళల ఎయిర్ పిస్టల్, స్పోర్ట్స్ పిస్టల్ రెండింటిలోనూ అగ్రస్థానంలో నిలిచి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. దీంతో ఎయిర్ పిస్టల్ కోటాలో భారత్‌కు ఒక బెర్త్ మిగలగడంతో ఐఎస్ఎస్ఎఫ్ ఈ మార్పుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించ డంతో శ్రేయాస్ జాక్‌పాట్ కొట్టినట్లయ్యింది.

ఇక 2036 ఒలింపిక్స్ బిడ్‌కు వేయనుంది. యోగ, ఖోఖో, కబడ్డీ తదితర క్రీడాంశాలను ఒలింపిక్స్‌లో చేర్చడమే లక్ష్యంగా భారత్ బిడ్‌కు ముందుకొచ్చినట్లు సమాచారం. ఆతిథ్య హోదాలో ఈ క్రీడాంశాలకు చోటు దక్కుతుందన్న ఆశతో భారత్ బిడ్‌కు ముందుకొచ్చింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68